


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 221, పేజీలు - 09

గురువారం, నవంబర్ 16, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati




# 23 బీజేపీ టార్గెట్ సీట్లే..?



## - హంగ్ లక్ష్యంగా బీజేపీ ప్రణాళికలు

- 23 స్థానాల గెలుపే లక్ష్యంగా బీజేపీ వ్యూహం
- గ్రేటర్‌లో గెలుపుపై దీమా
- బలం ఉన్న చోట గెలుపు కోసం తీవ్రకృషి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమరం దగ్గర పడుతుండగా ప్రధాన పార్టీలు గెలిచే స్థానాలను లెక్కలు వేసుకుంటు గెలిచే అవకాశాలున్న స్థానాలు జారిపోకుండా ప్రచారహోరు పెంచేందుకు కసరత్తు చేస్తున్నాయి. ఈ క్రమంలో అధికార బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నువ్వా నేనా అన్నట్లు ఎన్నికల్లో తలపడుతుంటే బీజేపీ మాత్రం ఓ టార్గెట్ ఫిక్స్ చేసుకుంది. బీఆర్ఎస్ 80 నుంచి వంద సీట్లు వస్తాయని లెక్కలు వేసుకుంటోంది. బీజేపీ 70 నుంచి 80 సీట్లు వస్తాయంటోంది. మరి బీజేపీ లెక్క 23 మాత్రమే. ఈ సీట్లను మాత్రమే ఆ పార్టీ సీరియస్‌గా తీసుకుంది. ఆ నియోజక వర్గాల్లో మాత్రమే పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరిస్తోంది.

6లో ▶

# ఢిల్లీ-దర్భంగా ఎక్స్‌ప్రెస్‌లో మంటలు

## - తగులబడిన బోగీలు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశంలో మరో రైలు ప్రమాదం జరిగింది. న్యూఢిల్లీ- దర్భంగా ఎక్స్‌ప్రెస్ రైలు (02570)లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఉత్తర ప్రదేశ్ లోని ఇటావా సమీపంలో బుధవారం రాత్రి ఎక్స్ ప్రెస్ రైలులో కొన్ని బోగీలలో మంటలు చెలరేగాయి. దర్భంగా క్లోన్ స్పెషల్ (02570) యూపీలోని సరాయ్ భోపట్ రైల్వే స్టేషన్ నుంచి వెళుతుండగా ఒక్కసారిగా ఎస్1 కోచ్ లో మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. బోగీలో మంటలు రావడంతో అప్రమత్తమైన స్టేషన్ మాస్టర్ రైలును నిలిపివేశారు. ఆ తరువాత ప్రయాణికులు రైలు దిగిపోయారు. కొన్ని బోగీలలో ఉన్న వారికి అసలు ఏం జరిగింది, రైలు ఎందుకు ఆగిందో మొదట అర్థంకాలేదు. రైలు దిగిన వెంటనే వేరే బోగీలలో మంటలు చెలరేగినట్లు తెలుసుకుని ఆందోళనకు గురయ్యారు. ఎక్స్ ప్రెస్ రైలులోని ఒక స్లీపర్ కోచ్ (ఎస్1)లో మొదటగా మంటలు చెలరేగాయి, అయితే వెంటనే మరో మూడు కోచ్‌లకు మంటలు వ్యాపించాయి. అయితే ఒక్క కోచ్ లో అగ్నిప్రమాదం సంభవించిన వెంటనే రైలును నిలిపివేశారు. ప్రయాణికులు వేగంగా కిందకి దిగిపోవడంతో ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కావడం, ప్రాణనష్టం జరగలేదు అని ఉత్తర మధ్య రైల్వే సీపీఆర్వో ఓ ప్రకటనలో తెలిపారు. కొంత సమయం తరువాత ఆ రైలు తిరిగి

6లో ▶

### తెలంగాణ వచ్చాక నిజం సాగర్‌కు

# పూర్వ వైభవం

- కాంగ్రెస్ పార్టీ గెలిస్తే ధరణి బంగాళాఖాతానికి
- రైతులు అరేబియా సముద్రానికి
- కాంగ్రెస్ పై తీవ్ర వ్యాఖ్యలు
- ప్రజలకు కేసీఆర్ హెచ్చరిక



**నిజామాబాద్ (ప్రశ్న న్యూస్)** పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఏం జరిగిందో యాభై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఏం జరిగిందో బేరీజు

6లో ▶

# ఇదీ నా ధైర్యం, దళారులు నాకు వద్దు

- చంద్రబాబు 50 ఏళ్ల విజన్ చెబుతాడు
- అప్పటి వరకు బతికి ఉండేదెవరు..?
- మాచర్లలో సీఎం వైఎస్ జగన్ పర్యటన
- వరికపుడిశెల ఎత్తిపోతలకు శంకుస్థాపన
- చంద్రబాబుపై జగన్ ఘాటు వ్యాఖ్యలు



**పల్నాడు (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పల్నాడు జిల్లాలో పర్యటించారు. మాచర్ల నియోజకవర్గంలో వరికపుడిశెల ఎత్తిపోతల పథకం పనులకు సీఎం జగన్ శంకుస్థాపన చేశారు. పల్నాడుకు కృష్ణమ్మ జలాలు అందించబోతున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పల్నాటి సీమ రూపురేఖలను సమూలంగా మార్చే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. గత పాలకులు ఎలాంటి అనుమతులు లేకుండా ప్రాజెక్టు చేపట్టారని ఈ ప్రభుత్వం మాత్రం ప్రస్తుతం అన్ని అనుమతులు వచ్చిన తర్వాతే ఈ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేశామన్నారు. ఏదైనా పని చేయాలంటే పాలకులకు చిత్తశుద్ధి ఉండాలన్నారు. ఈ ప్రాజెక్టును దశలవారిగా మాచర్ల, వినుకొండ, ఎర్రగొండపాలెం వరకు తీసుకెళ్తామన్నారు సీఎం. ఈ ప్రాజెక్టు ద్వారా తాగు, సాగునీరు అందింబోతున్నామని పౌరుషాల పల్నాడు గడ్డను అభివృద్ధి గడ్డగా మారుస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలతో పాటు మహిళా సాధికారితకు కృషి చేశామన్నారు. రూ.2 లక్షల 40 వేల కోట్లు అక్క చెల్లెమ్మల

6లో ▶

### 24 గంటల కరెంటు సరఫరాపై

# రేవంత్ సవాల్




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ సీఎం కేసీఆర్ కు పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. కరెంటుపై చర్చకు తాను సిద్ధమని లాగ్ బుక్‌లతో కేసీఆర్ రావాలంటూ ఛాలెంజ్ విసిరారు. ఇద్దరూ పోటీ చేస్తున్న కామారెడ్డి చౌరాస్తాలోనే చర్చిద్దామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కచ్చితంగా పూర్తి స్థాయిలో 24 గంటల పాటు కరెంటు ఇస్తామని హామీ ఇచ్చారాయన. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం విద్యుత్ చుట్టూనే తిరుగుతోంది. ఎన్నికల ప్రచారంలో దీన్నే ప్రధాన అంశంగా చేసుకొని బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. గతంలో తెలంగాణ పీసీసీ చీఫ్ చేసిన కామెంట్స్‌ను చూపిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు బీఆర్ఎస్ ప్రశ్నిస్తోంది. దీనిపై కాంగ్రెస్ నేతలు కూడా గట్టిగానే కౌంటర్ అటాక్ చేస్తున్నారు. జోరుగా నియోజకవర్గాలను చుట్టేస్తున్న బీఆర్ఎస్ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్‌తోపాటు మిగతా బడా నేతలంతా కాంగ్రెస్‌ను టార్గెట్ చేస్తున్నారు. ప్రతి సభలో కరెంటు కావాలా కాంగ్రెస్ కావాలా అంటూ ప్రజల్లో అనుమానాలు రేకెత్తిస్తున్నారు. గతంలో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డితోపాటు కర్ణాటకలో కాంగ్రెస్ నేతలు చేసిన కామెంట్స్‌ను ఉదాహరణగా చూపిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ చీకట్లు ఖాయమంటూ భయపెడుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు కాంగ్రెస్ పాలన గుర్తుకు తెచ్చుకోవాలంటూ వార్నింగ్ ఇస్తున్నారు. ఈ విమర్శలను ఎప్పటికప్పుడు కాంగ్రెస్ నేతలు తిప్పికొడుతున్నారు. అందులో భాగంగానే కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. 24 గంటల ఉచిత విద్యుత్ పై కామారెడ్డి చౌరస్తాలో చర్చిద్దాం రమ్మని పిలుపునిచ్చారు. 24గంటల ఉచిత విద్యుత్

6లో ▶

# చంద్రబాబుకు గుండె సమస్య

## - హైకోర్టుకు డాక్టర్ల రిపోర్ట్

- హైకోర్టుకు చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై నివేదిక
- గుండె సమస్యతో బాధపడుతున్న చంద్రబాబు
- మూడు నెలలు చికిత్స అవసమరని వైద్యుల సూచన



**అమరావతి (ప్రశ్న న్యూస్)** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు గుండె సమస్య కూడా ఉందని వైద్యుల పరీక్షల్లో వెల్లడయింది. బెయిల్ నిబంధనల ప్రకారం కంటి ఆపరేషన్ , హెల్త్ కండీషన్ వివరాలను హైకోర్టుకు న్యాయవాది అందజేశారు. ఏఐజీ ఆస్పత్రిలో చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న చికిత్స వివరాలను అందులో పొందుపరిచారు. చంద్రబాబు నాయుడు చర్మ సంబంధిత చికిత్స ,గుండె సంబంధిత సమస్యలపై చికిత్స తీసుకుంటున్నట్లు తెలిపారు. చంద్రబాబు నాయుడు గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు. కాల్షియం స్కోర్ అధికంగా ఉందని వైద్యులు తెలిపారని అంటున్నారు. అదే సమయంలో గుండె పరిణామం పెరిగిందని వైద్యులు తెలియజేసినట్లు తెలిపారు. అలాగే గుండెకు రక్తం సరఫరా చేసే రక్తనాళాలకు సంబంధించి సమస్యలు ఉన్నాయని కొన్ని రోజులపాటు విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించినట్లు తెలిపారు.

**ఐదు వారాల పాటు విశ్రాంతి అవసరం**

6లో ▶

### 30న వేతనంతో

# కూడిన సెలవు

## - తెలంగాణ సర్కార్ ఉత్తర్వులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. నవంబర్ 30వ తేదీన పోలింగ్ ఉన్న నేపథ్యంలో ఆ రోజును సెలవు దినంగా ప్రభుత్వం ప్రకటించింది. అయితే రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కంపెనీలు, ఫ్యాక్టరీలు, పరిశ్రమలు, దుకాణాల్లో పని చేసే సిబ్బందికి సెలవు ప్రకటించింది. ఈ మేరకు పోలింగ్ జరగనున్న 30వ తేదీని వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని కార్మిక శాఖ సూచించింది. ఈమేరకు ఉత్తర్వులు కూడా జారీ చేసింది. అయితే ఈ నెల 30 పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో రాష్ట్రంలోని ఓటర్లు అందరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సర్కార్ పేర్కొంది. ఇదిలా ఉంటే ఎన్నికల వేళ నవంబర్ 29, 30 తేదీల్లో పాఠశాలలకు ప్రభుత్వం సెలవులు ప్రకటించనున్నట్టు తెలుస్తోంది. 30వ తేదీన పోలింగ్ ఉన్న నేపథ్యంలో ఆరోజును సెలవుగా ప్రకటించనుండగా ఆ ముందు రోజును కూడా సెలవు ఇవ్వనున్నారు. అయితే ఎన్నికల విధుల్లో ఉపాధ్యాయులు

6లో ▶

# 2 దశాబ్దాల సచిన్ రికార్డు బద్దలు

- వన్డే క్రికెట్‌లో కింగ్ కోహ్లి సరికొత్త చరిత్ర
- వన్డేలలో 50 సెంచరీలు చేసిన తొలి ప్లేయర్‌గా కోహ్లి
- న్యూజిలాండ్‌తో మ్యాచ్‌లో సచిన్ రికార్డును అధిగమించిన కోహ్లి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** వాంఖడే వేదికగా మరో అద్భుతం సాకారమైంది. ప్రపంచకప్‌లో భాగంగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో కింగ్ కోహ్లీ రికార్డుల మీద

6లో ▶

# బీజేపీ పార్టీకి విజయశాంతి రాజీనామా

## - కాంగ్రెస్ లో చేరిక ఎప్పుడో.?



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అసెంబ్లీ ఎన్నికల ముందు భారతీయ జనతా పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. సీనియర్ నేత, మాజీ ఎంపీ విజయశాంతి బీజేపీకి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డికి పంపించారు. ఎల్లుండి కాంగ్రెస్ పార్టీ

6లో ▶

## టిఆర్ఎస్ పార్టీ ఆగడాలకు నిరసిస్తూ
# బిజెపిలో చేరిన యువత



నిజామాబాద్(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ, బాజిరెడ్డి ప్రజలకు చేస్తున్న అన్యాయలను చూస్తూ తట్టుకోలేక, కేవలం మోడీ నాయకత్వంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుంది అని తెలుసుకొని ఎంపీ ధర్మపురి అరవింద్ సమక్షంలో రూరల్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి దినేష్ నాయకత్వన్నీ బలోపేతం చెయ్యడానికి అన్సన్ పల్లి గ్రామ సర్పంచ్ గంగవ్వ బోజన్న , మాజీ సర్పంచ్ వాసు , నలుగురు వార్డు మెంబర్లు,వి డి సి చైర్మన్, వివిధ కుల సంఘాల పెద్దలు, గ్రామ యూత్ సభ్యులు మొత్తం 60 మంది యువకులు పెద్ద ఎత్తున బీజేపీలో చేరడం జరిగింది

# క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి



శంషాబాద్ (ప్రశ్న న్యూస్) క్షయ వ్యాధితో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని రాజేంద్రనగర్ టీబీ యూనిట్ సీనియర్ ల్యాబ్ సూపర్ వైజర్ రహీం అన్నారు. శంషాబాద్ టీబీ యూనిట్ నార్సింగి మండల పరిధి లోని కస్తుర్బా వృద్దాశ్రమంలో టీబీ స్క్రీనింగ్ లోపాల్గోన్న రహీం క్షయ వ్యాధి సరైన సమయంలో పూర్తిస్థాయి చికిత్స తీసుకున్నచో వ్యాది నుండి స్వస్థత పొందవచ్చని తెలిపారు. క్షయ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయం సంభవించే ప్రమాధం ఉందని తెలిపారు. రెండు వారాలకు మించి ఎడతెరిపి లేని దగ్గు, సాయంత్రం సమయంలో జ్వరం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, దగ్గినప్పుడు రక్తం పడడం వంటి లక్షణాలున్న వెంటనే సమీప వెద్యశాలలో వైద్యాధికారిని సంప్రదించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నరేష్ కుమార్, అమృత, రమా తదితరులు పాల్గోన్నారు.

# ప్రగతినగర్‌లో హైదరాబాద్‌కి చెన్ హెూటల్ ప్రారంభం



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని త్రీ మంకీస్ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన హైదరాబాద్ కిచెన్ హెూటల్‌ను బుధవారం ఎన్ఎంసీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి హెూటల్ నిర్వాహకులతో ప్రారంభించారు. క్వాలిటీ ఫుడ్ ఐటమ్స్ కస్టమర్లకు అందజేసి వారి మన్ననలు పొందాలని కోరుతూ హెూటల్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రంగరాయ ప్రసాద్‌ను నిర్వాహకులు మురళీకృష్ణ, జనార్ధన్‌రెడ్డి, గోపినాథ్‌లు శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నగేష్ చారి, నాగరాజు యాదవ్, దశరథ్, దండుగుల స్వామి, నబీ సాహెబ్, రాము, జీతయ్య తదితరులు పాల్గొన్నారు.

# కారు గెలవాలి...సారు రావాలి

- పదేళ్ల పాలన..60ఏళ్ల అభివృద్ధి
- బోయిన్ పల్లి డివిజన్ లో కార్పొరేటర్ ముద్దం ప్రచార జోరు



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** కూకట్ పల్లి నియోజకవర్గం బోయిన్ పల్లి డివిజన్ లో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతోంది. ఇంటింటి ప్రచారం చేస్తూ స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఓటర్లను చైతన్యం చేశారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధిశూన్యమని, పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆకాశానంటేలా అభివృద్ధిచేసిందని కొనియాడారు. గులాబీ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం అభ్యర్థిగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముచ్చటగా మూడోసారి గెలుపుతో పాటు అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక రాజా రెడ్డి కాలనీ,గౌరీ నగర్, సమతా నగర్ లో ఇంటింటా పాదయాత్ర చేసి కారు గుర్తుకు ఓటు వేసి కృష్ణారావును గెలిపించాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ,మరోవైపు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కృష్ణారావు చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ,గులాబీ పార్టీకి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరుచున్నారు..ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, బోయిన్ పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ నరేందర్ గౌడ్ బిఆరెఎస్ సినియర్ నాయకులు కర్రే జంగయ్య మాజీ కౌన్సిలర్ మక్కల నర్సింగ్ రావు, బిఆరెఎస్ సినియర్ నాయకులుఏనుగుల తిరుపతి బోయిన్ పల్లి మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మన్నే ఉదయ్ యాదవ్, కూకుట్ పల్లి నియోజకవర్గం మైనారిటీ అధ్యక్షుడు సయ్యద్ ఎజాజ్ భాయ్, డివిజన్ మైనారిటీ అధ్యక్షుడు ఇర్ఫాన్ భాయ్, జనరల్ సెక్రటరీ హరినాథ్ కూకుట్ పల్లి మార్కట్ సభ్యులు వేణుగోపాల్ రెడ్డి, బోయిన్ పల్లి మార్కెట్ మాజీ సభ్యులు మర్రి బాల్ రాజ్, బోయిన్ పల్లి రిటైల్ మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షుడు మక్కల సత్యనారాయణ, లలిత మల్లేష్ యాదవ్ మట్టి శ్రీనివాస్ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి జాంగిర్ కమల్ బాయ్ రాజేశ్వరి వాసు యాదవ్ సీనియర్ నాయకులు మహిళా నాయకురాలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో భారీ మెజారిటీతో
# గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తాం

- కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు
- ముచ్చటగా మూడోసారి గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించుకొని అసెంబ్లీకి పంపిస్తాం
- నాగార్జున హెూమ్స్,హెచ్ఎంటి హిల్స్ కాలనీ వాసులు.



**శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న)** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నాగార్జున హెూమ్స్, హెచ్ఎంటీ హిల్స్ లో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ గెలుపు కొరకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు,కార్యకర్తలతో కలిసి ఇంటింటి హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు బుధవారం ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిది ఏండ్లలో చేసిన అభివృద్ధి ,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలిపారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి తోడ్పడే విధంగా మ్యానిఫెస్టో ఉంది అని,సబ్బండ వర్గాల ప్రజలకు ఉపయోగంగా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో విజయం తధ్యమని, బీఆర్ఎస్ పార్టీ హైట్రిక్ విజయం సాధిస్తుంది స్పష్టం చేశారు.ప్రతిపక్షాలకు ఊహ కందని విధంగా మేనిఫెస్టో రూపొందించడం జరిగినదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల,మహిళా, పక్షపాతి,రైతు,రైతు కూలీలు బాందవుడన్నారు.ఈ మ్యానిఫెస్టో ప్రజలకు మరింతగా చేరువయ్యేలా ఉందని,సంక్షేమం,అభివృద్ధి, సమాన ప్రాధాన్యత ఇవ్వడం జరిగినదని కార్పొరేటర్ శ్రీనివాస్ రావు పేర్కోన్నారు. కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా అని,అందరికి సన్న బియ్యం,అసరా పెన్షన్ల పెంపు,దివ్యాంగుల పెన్షన్ పెంపు, రూ.400 కే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం మహిళలకు పెద్ద ఉపశమని తెలిపారు. ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితి రూ.15 లక్షల పెంచడం గొప్ప విషయం అని,లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,అర్హులైన పేద మహిళలదరికి ప్రతి నెల రూ.3, వేలు జీవన భృతిని అందించడం గొప్ప విషయం కొనియాడారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలిస్తే వచ్చే ఐదేండ్ల కాలంలో ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ఏం చేయబోతున్నామని పూర్తి ప్రణాళికను వివరించామని అన్నారు.కేసీఆర్ బీమా పేరుతో కొత్త స్కీమ్ అమలు చేసి ప్రజలందరికీ రూ.5 లక్షల చొప్పున కేసీఆర్ బీమా, తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యం, ఆసరా పింఛన్ కు దశల వారీగా నెలకు రూ.5 వేలకు పెంపు వంటి పలు కీలక హామీలు ప్రకటించిన సీఎం కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

దళిత బంధు,రైతు బంధు కొనసాగించడం, మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్ పెంచడం,మైనార్టీలకు జూ.కాలేజీలను డిగ్రీ కాలేజీలుగా అప్ గ్రేడ్ చేయడం వంటి నిర్ణయాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు, అభిమానులు,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కమాన్పూర్ మండలంలో కారు బేజార్.

- కాంగ్రెస్ గూటికి మాజి ఎంపీపీ మల్యాల రాంచందర్ గౌడ్
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీధర్ బాబు



**మంథని( ప్రశ్న న్యూస్)** మంథని నియోజకవర్గంలోని కమాన్ పూర్ మండలంలో కారు బేజార్. బి ఆర్ఎస్ పార్టీ మాజి ఉప సర్పంచ్ పిల్లి రాజు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పిడుగు బీమలింగ్ కాంగ్రెస్ లో చేరిక గ్రామ వార్డు మెంబర్లు యాదగిరి వెంకటేష్ లావణ్య కాంగ్రెస్ లో చేరినారు హస్తం పార్టీలోకి వలసల జోరు.కారు బేజారు200 మందికి పైగా కాంగ్రెస్ లోకి చేరికరోజు రోజు కి కాంగ్రెస్ లో భారీగా చేరికలు కమాన్ పూర్ మండలములో ఖాళీ అవుతున్న కారు గుర్తు కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలుఆయన తో పాటు 100 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగిందిరాణాపుర్ నుండి 100 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలకు విశేష స్పందనతో ఆకర్షితులమై మేము శ్రీధర్ బాబు గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినాము. అహర్నిశలు కష్టపడి కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తు ను గెలిపిద్దామని పార్టీ కండువాలు కప్పుకున్నాము కార్యక్రమంలో కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఓటుతో దేశం మారుతుంది

- ఓటు హక్కు పై విద్యార్థులకు అవగాహన..!!



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** ఓటు హక్కుతో దేశమే మారుతుందని విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. మద్యం, డబ్బు, బంగారు ఆభరణాలు, బహుమతుల రూపంలో ఓటర్లకు ఆశ చూపి ఓట్లు వేయించుకొని దేశాన్ని నాశనం ఏ విధంగా చేస్తారన్న విషయంపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. మండల కేంద్రమైన కొల్చారం లోని బాలికల పాఠశాలలో ఓటు హక్కు పై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అనంతరం క్లాస్ రూమ్ లోని విద్యార్థినిలు అభ్యర్థులుగా ఉండి ఒక్కొక్కరికి ఒక్కో గుర్తు కేటాయించారు. గుర్తులు కేటాయించి ఓటర్లను ఎలా ఓటు వేయించాలనే విధానంపై అవగాహన కల్పించడంతోపాటు మాకు పోలింగ్ నిర్వహించారు. ముఖ్యంగా చదువుకున్న విద్యార్థులతోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని తెలిపారు. చదువుకున్న వారు ఓటును అమ్ముకోకుండా ఓటు ప్రాముఖ్యత ఎంతో గొప్పదని ఓటును అమ్ముకోవద్దని నీతి నిజాయితీగా పనిచేసే వ్యక్తిని ఎంచుకొని ఓటు హక్కు వినియోగించుకున్నప్పుడే గ్రామం, మండలం, రాష్ట్రం, దేశం మారుతుంది అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గుర్తులు కేటాయించి అభ్యర్థులుగా నిలబడి విద్యార్థులచే మార్పు పోలింగ్ కార్యక్రమం నిర్వహించి ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ శశికళ, ఉపాధ్యాయురాలు సునీత , నాగ లత, సునీత, నాగరాణి, జగదీశ్వరి, దివ్య, ఉపాధ్యాయులకు పాల్గొన్నారు

# అక్రమంగా తిరుగుతున్న వాహనాలను అరికట్టండి మంథని ఎన్నికల అధికారికి వినతి.




**మంథని (ప్రశ్న న్యూస్ )** మంథని శాసనసభ నియోజకవర్గ పరిధిలో సంచరిస్తున్న గుర్తుతెలియని అక్రమ వాహనాలను అదుపు చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ బుధవారం రోజున మంథని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి. హనుమాన్ నాయక్ కు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఇనుముల సత్యనారాయణ ఫిర్యాదు చేశారు. ఆయా వాహనాలకు సుప్రీంకోర్టు, కేంద్ర ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా బ్లాక్ అద్దాలతో. నెంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనాలపై చర్యలు తీసుకోవాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు

# ఓటర్ సమాచార స్లిప్పుల పంపిణీ



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** సాధారణ ఎన్నికల్లో భాగంగా, 034– మెదక్ నియోజవర్గ పరిధిలో బుధవారం, హవేలీ ఘనపూర్ మండలం, సుల్తాన్పూర్ గ్రామంలో జిల్లా ఎన్నికల సాదారణ పరిశీలకుడు పృథ్వీరాజ్ బి పి, ఐఏఎస్. ఓటర్ సమాచార స్లిప్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఓటర్ స్లిప్ తోపాటు ,ఓటర్ గైడ్, %జ% –విజిల్ కరపత్రాలు ప్రతి ఓటర్ కి అందించాలని అధికారులకు జిల్లా ఎన్నికల సాదారణ పరిశీలకుడు పృథ్వీరాజ్ బి పి, ఐఏఎస్ . సూచనలు సలహాలు అందించారు.ఈ సందర్భంగాగ్రామస్తులతో మాట్లాడుతూ ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా పారదర్శకంగా ఓటు వేయాలని ప్రజాస్వామ్యం లో ఓటు చాలా విలువైనదని, రాజ్యాంగం కల్పించిన హక్కునుప్రతిఒక్కరుతప్పనిసరిగా.వినియోగించుకోవాలని అన్నారు . ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి ప్రతి ఒక్కరు %జ%–విజిల్ యాప్, టోల్ ఫ్రీ నెంబర్ 1950 పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈనెల 30న జరిగేపోలింగ్ రోజు ప్రతి ఒక్కరు తమ ఓటు ను నిర్భయంగా, తప్పనిసరి గావినియోగించుకోవాలని అన్నారు.కార్యక్రమంలో మెదక్ ఆర్ ఓ / ఆర్ డి ఓ అంబాదాస్ రాజేశ్వర్ ,ఏఆర్ఓ నారాయణ ,డి టి చరణ్, బి ఎల్ ఓ లు, ఎన్నికల సిబ్బంది ,గ్రామస్తులు పాల్గొన్నారు

## మంథని టౌన్‌లోని షాపింగ్ కాంప్లెక్స్ రెండో వార్డ్ పరిధిలో విస్తృత ప్రచారం చేస్తున్న చైర్ పర్సన్ పుట్ట శైలజ



**మంథని( ప్రశ్న న్యూస్ )** మంథని నియోజకవర్గ పరిధిలో మారుతున్న కాలానికి అనుగుణంగా పుట్ట మధు గెలుపే లక్ష్యంగా కారు గుర్తును చేతిలో పట్టుకొని ఆశేష పీడిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పుట్ట మధుని భారీ మెజార్టీతో గెలిపించాలని కార్ గుర్తుకు ఓటు వేయాలని పుట్ట శైలజ ప్రతి షాపు తిరుగుతూ పలువురుని పలకరిస్తూ. పుట్ట మధును గెలిపించాలని.ప్రేమతో పలువురిని పలకరిస్తూ ఈ నెలలో జరిగే 30వ తారీఖున జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసే ఓటర్లను చైతన్య పరుస్తూ వారిని ముక్తకంఠంతో కోరినారు

# పెద్దమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ..

- యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు ఇడమోని లాలు యాదవ్

**నాగర్ కర్నూల్** యాదవుల అభివృద్ధి కి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కృషి చేస్తున్నారని అఖిల భారత యాదవ మహసభ జిల్లా అధ్యక్షులు ఇడమోని లాలు యాదవ్ అన్నారు. బుధవారం లింగాల మండల పరిధిలోని అంబట్ పల్లి గ్రామంలో యాదవ కులస్థులం కొలిచే దేవత ,పెద్దమ్మ గుడి నిర్మాణానికి జిల్లా అధ్యక్షులు ఇడమోని లాలు యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవ్ లు ఐక్యంగా ఉండాలని అందుకు గత మూడు నెలల క్రితం ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు 5 లక్షల నిదులు మంజూరు చేయడం తో పెద్దమ్మ గుడి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. పెద్దమ్మ గుడి నిర్మించేందుకు స్థలం దాత గ్రమానికి చెందిన సలేశ్వరం రెడ్డి జ్ఞాపకార్థం స్థలం 500 గజాలు భూమి వారి కుమారుడు ఉసెందర్ రెడ్డి వారి స్వంత భూమి గ్రామనికి అనుకొని ఉండడం తో వారు స్థలం వితరణ చేశారు. వారికి యాదవ సంఘం నాయకులు ఉసెందర్ రెడ్డి కి శాలువాలతో ఘనంగ సన్మానించారు. ఈ కార్యక్రమం లో లింగాల మండల అఖిల భారత యాదవ సంఘం అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్.గ్రామ యాదవ సంఘం నాయకులు నగేష్ యాదవ్.కొత్త చెరువు తండా సర్పంచ్ మొగిలి మల్లేష్ యాదవ్. సురపుర్ సర్పంచ్ భర్త భాత్క శ్రీనివాస్ యాదవ్. గ్రామ యాదవ సంఘం నాయకులు బద్దుల లక్ష్మయ్య. బైకాని స్వామి. నాగులు. వెంకటయ్య. ఉషయ్. ముంత ఉషయ. దాసరి యధయ. బద్దల సేశయ్ . తది తరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదు కానీ సీఎం బిడ్డకు మాత్రం ఆకాశంలో (బుర్జ్ కలీఫా లో) ఇల్లు కట్టించాడు



**డిచ్పల్లి(ప్రశ్నన్యూస్)** నిజాంబాద్ జిల్లా రూరల్ నియోజకవర్గం లో డిచ్పల్లి మండలం , కొరట్ పల్లి తండా,సుద్దులం, యానంపల్లి, లింగసముద్రం, మిట్టపల్లి, డిచ్పల్లి రైల్వే స్టేషన్లో ప్రచారం నిర్వహించిన నిజామాబాద్ రూరల్ బిజెపి అభ్యర్థి దినేష్ ని మంగళ హారతులతో బోనాలతో పెద్ద ఎత్తున మహిళలు స్వాగతం పలికారు. నన్ను ఆశీర్వదించండి ప్రతి మూడు నెలలకు ఒకసారి మీ గ్రామంలో పర్యటించి మీ గ్రామ సమస్యలు తెలుసుకుంటూ అభివృద్ధి చేస్తానని మాట ఇవ్వడం జరిగింది అదేవిధంగా నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు విషయంలో ఇంటింటికి ఐదు కిలోల ఉచిత బియ్యం కారోన టైమ్ లో ఉచితంగా అందరికి టీకాలు ఇప్పించడం జరిగిందని ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ 2014 నుండి 18 ఎన్నికల్లో బాజిరెడ్డి కి అత్యధిక మెజార్టీ ఈ గ్రామంలో నుంచి ఇవ్వడం జరిగింది. కానీ అభివృద్ధి మాత్రం శూన్యం అభివృద్ధి చేయకుండా అతను ఆస్తులు సంపాదించుకున్నాడు ప్రజల సమస్యలను తెలుసుకోవడంలో విఫలమయ్యాడు కావున నేను బడుగు బలహీన వర్గాల నుండి వచ్చిన బిడ్డను ఒక నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిని సామాన్య గ్రామం నుండి వచ్చిన వ్యక్తిని కావున ఆదరించండి కమలం పువ్వు పైన ఓటు వేసి నన్ను గెలిపించండి తప్పకుండా గ్రామాల అభివృద్ధి చేయడంలో నా వంతు కృషి చేస్తానని తెలియజేస్తున్న ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రామంలో తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ అభివృద్ధి చేస్తానని నేను ప్రమాణం చేసి చెప్తున్నాను. అదేవిధంగా భూపతి రెడ్డి కూడా 2018 ఎన్నికల్లో 60 వేల ఓట్లు వేయడం జరిగింది కానీ కనీసం ఓడిపోయిన తర్వాత నాలుగు సంవత్సరాలు అయిన కార్యకర్తలను కాపాడుకోలేకపోయారు ఇప్పుడు ఎన్నికల సమయం వచ్చిన సందర్భంగా గ్రామాలకు వస్తు ఓట్లు వేయాలని అడుగుతున్నారు. కావున ప్రశ్నించే గొంతుక ప్రజల పక్ష నిలబడే నేను సంపూర్ణంగా నాకు మద్దతు తెలిపి ఓటు వేసి నన్ను గెలిపించండి. నేను మహిళ లోకానికి యువతను, రైతన్నలను కోరుకుంటున్నాను.

## బోయిన్ పల్లి డివిజన్ లో భారసా నేతలు బాబాయ్, అబ్బాయి ప్రచారం



**బోయిన్ పల్లి (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాయని బాబాయ్ అబ్బాయి ఇద్దరు బోయిన్ పల్లి డివిజన్ ఓటర్లకు వివరిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు.కూకట్ పల్లి నియోజకవర్గం 119 బోయిన్ పల్లి డివిజన్లో గులాబీ పార్టీ అభ్యర్థి కృష్ణారావును అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు బాబాయ్, అబ్బాయి ఇరువురు కలిసి జోరుగా ప్రచారం చేస్తూ కేసిఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరిస్తూ ప్రజల్లోకి వెళ్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే కృష్ణారావు సహకారంతో బోయిన్ పల్లి డివిజన్ అద్దంలా మార్చారని వివరించారు. తాగునీరు కష్టాలను తీర్చి,రోడ్ల సౌకర్యం కల్పించి, చెరువులను బాగు చేసి పేదలకు డబల్ బెడ్ రూమ్లను అందించిన ఘనత కృష్ణారావుకి దక్కిందన్నారు. గత 60 ఏళ్లలో ఏ ప్రభుత్వం చేపట్టని సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ హయములోనే అమలు అయ్యాయని వివరించారు. నియోజకవర్గంలో బోయిన్ పల్లి డివిజన్ అంటే ఎమ్మెల్యే కృష్ణారావుకు, మమకారము ఎక్కువ అని,ఆయన గెలుపుతో పాటు మెజారిటీలో కీలక పాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు.బోయిన్ పల్లి డివిజన్లో తమదైన శైలిలో ప్రచారం చేస్తూ ప్రజల దృష్టిని ఆకర్షిస్తూ ఎమ్మెల్యే గెలుపు కోసం కృషి చేస్తున్నారు బాబాయి అబ్బాయిలు. సారు రావాలి కారు గెలవాలి అంటూ ప్రజలను చైతన్య పరుస్తూ, కారు గుర్తుకు ఓట్లు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు మాజీ కౌన్సిలర్ మక్కలనర్సింగ్, బోయిన్ పల్లి రిటైల్ మార్కెట్ అధ్యక్షుడు మక్కల సత్యనారాయణ.

## ధైర్యంగా ఓటేయండి..మేమున్నాం..!!

### - మండలకేంద్రంలో సాయుధ బలగాలలో ఫ్లాగ్ మార్చ్.



**జూలూరుపాడు (ప్రశ్న న్యూస్)** మండల కేంద్రంలో జూలూరుపాడు పోలీసులు కేంద్ర సాయుధ బలగాల సిబ్బందితో కలిసి సీఐ శ్రీనివాస్. ఎస్సై పురుషోత్తం బుధవారం మండలంలోని పాపకొల్లు, సూరారం, వివిధ ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. రాష్ట్రంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సామాన్య ప్రజల్లో భద్రత, విశ్వాసాన్ని పెంపొందించేందుకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతు మండల వ్యాప్తంగా ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసి నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయసం ఘటనలు జరగకుండా ప్రశాంత



వాతావర ణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాల చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రజల్లో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే మండల వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహిస్తున్నామన్నారు. మద్యం, నగదు, ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే. ఎన్నికల నియమాలు ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు. ప్రజలు అత్యవసర సమయంలో 100,950, సివిజల్ యాప్ ల ద్వారా తెలపలన్నారు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో కమాండెంట్ సుదీప్, అన్నపురెడ్డిపల్లి జూలూరుపాడు చంద్రుగొండ ఎస్సైలు, మరియు 90 మంది బలగాలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సాయన్న ఋణం,సిఎం కేసిఆర్‌కి కానుక ఇవ్వాల్సిందే తలసాని

**- కంటోన్మెంట్ లో గెలిచేది బీఆర్ఎస్సే: మంత్రి తలసాని**

**- సాయన్న సానుభూతి, కార్యకర్తలే మాబలం,బలగం - అసంతృప్తుల బుజ్జగింపు మరోవైపు ఉధృతంగా ఎన్నికల ప్రచారం.**



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో గెలిచేది బీఆర్ఎస్ పార్టీయే మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జోస్యం చెప్పారు. నియోజకవర్గంలో కార్యకర్తల సమన్వయ సమావేశాన్ని నిర్వహించిన ఆయన అసంతృప్తి నేతలను బుజ్జగించారు.నియోజకవర్గం లో కారు దూకుడే కనిపిస్తుందని వివరించారు. నియోజకవర్గ బాధ్యతలు చేపట్టిన ఆయన పలుమార్లు స్థానిక నేతలు పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి వారిని బుజ్జగించారు.ఎన్నికల సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ముందు కు సాగి గులాబీ జెండాను ఎగిరేసే విధంగా కృషి చేయా లని దిశా నిర్దేశం చేశారు.రాష్ట్రంలో ఇటు నియోజకవర్గంలో సీఎం కే సీఆర్ చేసిన అభివృద్ధికి సంక్షేమ పథకాలను చూసి ప్రజలు గులాబీ జెండాకు బ్రహ్మరథం పడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు దివంగత ఎమ్మెల్యే సాయన్న సానుభూతి, ము ప్పై ఏళ్ల అనుబంధం నియోజకవర్గంలో స్పష్టంగా కనిపిస్తుందని ఎన్నికల్లో గెలుపుకు కారణమవుతుందని వివరించారు.

**నియోజకవర్గ బాధ్యతలు మంత్రి తలసాని,అభ్యర్థి.** ఇప్పటికే పలుమార్లు స్థానిక నేతలతో సమావేశం నిర్వహించి వారిలో ఉన్న విభేదాలను పూర్తిస్థాయిలో నివారించేందుకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సమావేశం నిర్వహించారు. మరోసారి అభ్యర్థి ఇంటికెళ్లి నేతలతో కలిసి సమీక్షించారు.ముచ్చటగా మూడోసారి స్థానిక బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జక్కుల మహేశ్వర్ రెడ్డి ఇంటిలో స్థానిక కార్యకర్తలు పార్టీ నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించి వారి సందేహాలను నివృత్తి చేశారు.మూడోసారి నిర్వహించిన చర్చలు ఫలించి అసంతృప్తికి చెక్ పెట్టి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోవాలని చెప్పి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఇన్చార్జ్ బాధ్యతలు ఇచ్చినారు అని చెప్పేసి వార్తలు వస్తున్నాయని, కానీ పూర్తి బాధ్యత వహిస్తానని చెప్పి ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా సొంత నియోజకవర్గంలో ప్రచారానికే సమయం కేటాయించల్సి వస్తుంది కాగా కంటోన్మెంట్ నియోజకవర్గంపైపూర్తిస్థాయిలో దృష్టి సాధించలేకపోయానని వివరించారు.

**ప్రచార బాధ్యతలు ఈ ముగ్గురిదే. మంత్రి తలసాని.**

కంటోన్మెంట్ ప్రచారంను ఉధృతంగా నిర్వహించేందుకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కీలక బాధ్యతలను ముగ్గురికిఅప్పగించారు.అభ్యర్థి లాస్య నందిత, బేవరేజెస్ చైర్మన్ గజ్జెల నగేష్, యువ నాయకురాలు నివేదిత ఈ ముగ్గురికి ప్రచార బాధ్యతలు అప్పగిస్తున్నట్లు మంత్రి తెలిపారు.ఇక ప్రచారంలో దూకుడు పెంచి ప్రజలను మెప్పించి ఓట్లు దండుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రచారంలో దివంగత నేత సాయన్న సేవలను మరువద్దని నియోజకవర్గంలో ఆయన సానుభూతి పని చేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు తమకు కలిసొస్తాయని, స్థానిక కార్యకర్తలే తమ బలమని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

**బీఆర్ఎస్ కార్యకర్తలే తమ బలం, బలగం అని..** వాళ్లందరినీ కడుపులో పెట్టుకుని కాపాడుకుంటామన్నారు. కాంగ్రెస్, బీజేపీలు.. అభ్యర్థులు బీఆర్ఎస్కు దరిదాపుల్లోనూ లేరని ఎద్దేవా చేశారు.వార్డుల వారీగా బీఆర్ఎస్ శ్రేణులు చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికపై ఆయన కీలక సూచనలు చేశారు. ఈనెల 21న మంత్రి కేటీఆర్ రోడ్ షో,25న సీఎం కేసీఆర్ బహిరంగ సభను దిగ్విజయం చేయాల్సిన బాధ్యత నియోజకవర్గ నాయకులు కార్యకర్తలదేని స్పష్టం చేశారు. క్లాసిక్ గార్డెన్స్ లో గురువారం రోజు బీఆర్ఎస్ బూత్ లెవల్ మీటింగ్ తలపెట్టగా,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కేటీఆర్ ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. క్యాడర్ అంతా సమయానికి క్లాసిక్ గార్డెన్స్ చేరుకొని సమావేశంలో భాగస్వాములు కావాలని సూచించారు.

సియట్టీ ప్రజల గుండెల్లో సాయన్న. దివంగత ఎమ్మెల్యే సాయన్న కంటోన్మెంట్ ప్రజల గుండెల్లో ఉన్నారని మంత్రి తలసాని గుర్తు చేశారు.రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమం జోడెద్దుల్లా ముందుకు సాగుతున్నాయని చెప్పారు. మరోసారి సీఎం కేసీఆర్ నే ప్రజలు కోరుకుంటున్నారని, కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్య నందితను గెలిపించు కునేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీలు బీజేపీ,కాంగ్రెస్ కు క్యాడర్ లేరని,బీఆర్ఎస్ కు వాడవాడలా క్యాడర్ ఉందని మంత్రి తలసానితేల్చిచెప్పారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న గురించి మంత్రి తలసాని ప్రత్యేకంగా ప్రస్తావించారు. సాయన్నతో తనఅనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. కంటోన్మెంట్ లో నీళ్లిచ్చిన పార్టీ బీఆర్ఎస్ అని స్పష్టం చేశారు.24 గంటల కరెంటు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్,రోడ్ల అభివృద్ధి లాంటి ఎన్నో మంచి పనులు చేశామన్నారు. అందుకే ప్రజలంతా గులాబీ పార్టీ వైపు, లాస్యనందితకు మద్దతు పలుకుతున్నారని మంత్రి తలసాని వెల్లడించారు.

**జెఎంఆర్ కి అడ్మినిస్ట్రేషన్ బాధ్యతలు:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పై పూర్తి పట్టు ఉన్న యువ నాయకుడు సియట్టీ మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి బోర్డు పరిధిలో ఉన్న ఎనిమిది వార్డుల అనుమతులు, ప్రచార రూట్ మ్యాప్లతో పాటు మానెటరింగ్కార్యక్రమాలు చూసుకుంటారనిఏదేమైనా అందరూ కలిసి దివంగత నేత ఎమ్మెల్యే సాయన్న కూతురు లాస్య నందిత ను గెలుపుతో పాటు అత్యధిక మెజారిటీని సిఎం కేసిఆర్ కి కానుక ఇవ్వాలనిఅందరికీ సూచించారు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్.ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ఎంఎన్ శ్రీనివాస్, బెవరేజెస్ కార్పొరేషన్ ఛైర్మన్ గజ్జెల నగేశ్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ సభ్యులు అనితా ప్రభాకర్, నళిని కిరణ్, పాండు యాదవ్, ప్యారసాని శ్యాంకుమార్, లోకనాథం, పార్టీ సీనియర్ నాయకులు ఆకుల హరి, టీఎన్ శ్రీనివాస్, నర్సింహ ముదిరాజ్, పలు వార్డుల బీఆర్ఎస్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో కేసీఆర్ తిట్లదండకం

## టెన్షన్ పెరుగుతోందా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంతో హోరెత్తుతోంది. నామినేషన్ల పర్వం పూర్తికావడంతో అన్ని పార్టీలు ప్రచారంపై దృష్టి పెట్టాయి. రాష్ట్ర వ్యాప్తంగా అగ్రనేతలు ప్రచార సభలు నిర్వహిస్తుండగా, అభ్యర్థులు తమ నియోజకవర్గాలను చుట్టేస్తున్నారు. దీంతో ఎక్కడ చూసిన ప్రచార సందడే కనిపిస్తోంది. ఇక పార్టీల విషయానికి వస్తే అధికార బీఆర్ఎస్ ప్రచారంలో మిగతా పార్టీల కంటే ముందుంది. దాదాపు 20 రోజులుగా గులాబీ బాస్ ప్రజా ఆశీర్వాద సభల పేరుతో నియోజకవర్గాల వారీగా సభలు నిర్వహిస్తున్నారు. ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. అయితే రొటీన్ ప్రసంగం ఓటర్లను ఆకర్షించడం లేదు. బీఆర్ఎస్ నేతలు కూడా చప్పగా సాగుతున్న ప్రచారంతో నీరసించిపోతున్నారు. అధినేత వస్తే నాలుగు ఓట్లు ఎక్కువ పడతాయనంకుంటే ఉన్న ఓట్లు పోయే పరిస్థితి వచ్చేలా ఉందని బయటకు చెప్పలేక మదన పడుతున్నారు.

### - సందడి లేని సభలతో అసహనం

ఇక కేసీఆర్ ఇప్పటి వరకు దాదాపు 50 ప్రజా ఆశీర్వాద సభలు నిర్వహించారు. రెండు విడతల ప్రచారం పూర్తి చేసుకుని చివరిదైన మూడో విడత ప్రచారం మొదలు పెట్టారు. కానీ, మొదటి విడత నుంచి ప్రస్తుతం జరుగుతున్న సభల వరకు ఎక్కడా కొత్తదనం కనిపించడంలేదు. కేసీఆర్ స్పీచ్‌లో వాడి, వేడి, పదును తగ్గిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆలోచించండి, అభ్యర్థులను కాదు పార్టీలను చూడండి ఉచిత విద్యుత్ ఇస్తున్న, రైతు బంధు ఇస్తున్న, ధరణి తీసేస్తరట, ఆలోచించాలి చర్చకు పెట్టాలి అంటూ ప్రచారం సాగిస్తున్నారు. దీంతో మొదటి విడత ఏడు సభలకు జనం కాస్త ఎక్కువగానే వచ్చారు. రెండు విడత కూడా పర్వాలేదు అన్నటుగా సభా ప్రాంగణాల్లో సందడి కనిపించింది. మూడో విడత ప్రచారం నాటికి అన్ని పార్టీలో ప్రచారం ఊపందుకోవడం, కేసీఆర్ ప్రచారం రొటీన్‌గా, చప్పగా సాగుతుండడంతో బీఆర్ఎస్ సభలకు జనం రావడం లేదు. దీంతో గులాబీ బాస్‌లో అసహనం పెరుగుతోంది.

### -సభికులపై తిట్ల దండకం

వెలవెల బోతున్న సభలను చూసి కేసీఆర్ అసహనానికి గురవుతున్నారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. అందుకే సభకు వచ్చి సందడి చేసేవారిపై కేసీఆర్ తిట్ల దండకం అందుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. మంగళవారం నల్లగొండ, మహబూబాబాద్,రంగారెడ్డి జిల్లాల్లో నిర్వహించిన సభల్లో కేసీఆర్ సహనం కోల్పోయారు. సభలో ఈలలు వేస్తున్నవారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగార్జునసాగర్ సభలో అయితే ఈలలు వేస్తున్న యువకులపై హైలాగా తలకాయ లేదా వాన్ని పట్టుకోండి అంటూ హుకూం జారీ చేశారు.

### - గతంలో పంచులు, చురకలు, పిట్ట కథలు

కేసీఆర్ సభలు అంటే గతంలో భారీగా జనం వచ్చేవారు. ఆయన



ప్రసంగం కోసం ఆసక్తిగా ఎదురు చూసేవారు. ఆయన మాట్లాడే మాటలకు వేసే పంచులకు, విపక్షాలకు అంటించే చురకలకు, సభలో చెప్పే పిట్ట కథలకు ఆకర్షితులయ్యేవారు. కానీ ఇప్పుడు ఇవేవీ కేసీఆర్ మాటల్లో కనిపించడం లేదు. రొటీన్ ప్రసంగం సాగుతోంది. పదాలు, వాఖ్యాలు అటూ ఇటుగా ఇప్పటి వరకు నిర్వహించిన 50 సభల్లో మూసధోరణి ప్రసంగమే సాగుతోంది. దీంతో కేసీఆర్ సభలకు రావడానికి జనం ఆసక్తి చూపడం లేదు. బీఆర్ఎస్ నేతలు డబ్బులు ఇచ్చినా సభలకు రావడానికి వెనుకాడుతున్నారు. మరోవైపు కాంగ్రెస్ ప్రచారంలో దూకుడు పెంచింది. రేవంత్ సభలు సక్సెస్ అవుతున్నాయి. దీంతో అసహనం పెరిగిన కేసీఆర్ ఇలా ప్రజలను ధూషిస్తున్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు.

# మా మద్దతు అంతా కారు గుర్తుకే : చిల్కానగర్ డివిజన్ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం

**- ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారికి లక్ష్మారెడ్డికి బ్రహ్మరథం పట్టిన**

**- చిల్కానగర్ డివిజన్ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం**

**- డివిజన్లోని 500 విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కుటుంబాలు లక్ష్మారెడ్డికి మద్దతు తెలియజేస్తూ ఏకగ్రీవ తీర్మానం**



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** చిల్కానగర్ డివిజన్ లో కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మరియు ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో డివిజన్ కు చెందిన దాదాపు 500 కుటుంబాల సభ్యులు చిల్కానగర్ డివిజన్ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఉప్పల్ బిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి మద్దతును తెలియజేస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. చిల్కానగర్ గుట్ట పైన కొలువై ఉన్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విశ్వబ్రాహ్మణులకు ఎల్లవేళలా అండగా ఉంటారని ప్రభుత్వం ద్వారా మరియు తన ట్రస్టు ద్వారా సేవలు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిలకనగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్ అధ్యక్షులు పల్లె నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి కోకోండ జగన్, సీనియర్ నాయకులు అశోక్ చారి, ప్రసాద్ చారి, బ్రహ్మచారి, లక్ష్మీనారాయణ చారి, యాకోబు నరసింహ చారి, నరసింహ చారి, సీతారాములు, రాళ్ల బండి నరసింహాచారి, రామరత్నం చారి, శశిధరచారి, నీలకంఠ సాయి, పాండిచారి, చంద్రం చారి, ధనుంజయ చారి, సదానంద చారి, సత్యనారాయణ చారి, కృష్ణమూర్తి చారి పంతులు, బ్రహ్మం, మరియు మహిళా నాయకులు పాల్గొన్నారు.



## బిజెపి లో సీనియర్ల రాజీనామా వెనకాల

# ఆంతర్యం ఏమిటి.?

**ఈటెల రాజేందర్ పార్టీలో చేరాక సీనియర్లు దూరమవుతున్నారంటే కారణం ఏమిటో.?**

**రేవంత్ రెడ్డి ఈటెల రాజేందర్ మధ్య మతలబ్ ఏమిటి.? సీనియర్లు కాంగ్రెస్ పార్టీలోకి ఎందుకు దారి పడుతున్నారు.?**

**రేవంత్ రెడ్డికి ఈటెల రాజేందర్ ఆశీస్సులు ఉన్నాయా.? ఈటెల, రేవంత్ మధ్య దోబూచులాట ఎందుకు మరి?**

**కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయితే ఈటెల రాజేందర్ కు ఉప ముఖ్య మంత్రి పదవి వస్తుందా?**

**బిజెపి సీనియర్ నాయకులంతా కాంగ్రెస్ పార్టీలో చేరడం వెనక మతలభేమిటి.?**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బిజెపి పార్టీకి సీనియర్లు రాజీనామా చేయడం వెనకాల ఆంతర్యం ఏమిటి.? ఈటెల రాజేందర్ బిజెపి పార్టీ కండువా కప్పుకున్నాక సీనియర్ లందరూ రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఈటెల రాజేందర్ బిజెపి పార్టీలో చేరాక ఒక్కరు ఒక్కరు సీనియర్లు దూరం అవుతుంటే ఎందుకు దూరం అవుతున్నారో అర్థం కాని పరిస్థితి బీజేపీ పార్టీలో నెలకొన్నదా, ఈటెల రాజేందర్ వల్ల బిజెపికి లాభమా, నష్టమా.? బిజెపి అధిష్టానం బీసీ ముఖ్యమంత్రి ని ప్రకటించాక కూడా వేరే పార్టీల నుంచి నాయకులు బిజెపి పార్టీలో చేరకపోవడం వెనుక అంతర్యం ఏమిటి.? ఈటెల రాజేందర్ ను నమ్ముకొని వచ్చిన ఏనుగు రవీందర్ రెడ్డి, తుల ఉమ కే ఈటెల రాజేందర్ టికెట్ ఇప్పించుకోలేని ఈటెల మాటను ఎవరు నమ్మటం లేదా, 15 రోజుల్లో తెలంగాణలో ఎన్నికలు జరుగుతున్న సమయంలో బిజెపి పార్టీకి ఒక్కొక్కరు సీనియర్లు దూరం అవుతుంటే పార్టీలో ఉన్న పెద్దలు ఎందుకు పట్టించుకుంటలేరని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. ఈటెల రాజేందర్ బిజెపి పార్టీలో చేరాక కుమ్ములాటలు ఎక్కువయ్యాయని, బిఆర్ఎస్ పార్టీ నాయకులే ఈటెల రాజేందర్ ను బిజెపి పార్టీలో కోవర్టుగా పంపించారా.? అని నాయకులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈటెల రాజేందర్ పార్టీలోకి వచ్చాక బిఆర్ఎస్ పార్టీ నుంచి చెప్పుకోదగ్గ నాయకులు ఎవరు పార్టీలో చేరకపోవడం, బీసీ ముఖ్యమంత్రిగా ప్రకటించాక కూడా ఏ పార్టీలో నుంచి బిజెపి పార్టీకి చెప్పుకోదగ్గ నాయకులు రాకపోవడం చూస్తుంటే ఈటెల రాజేందర్ ను ఏ పార్టీ నాయకులు నమ్మకుండా పోతున్నారని తనను నమ్ముకున్న వారికే టికెట్ ఇప్పిచ్చుకోలేని ఈటెల రాజేందర్ మనకేమి న్యాయం చేస్తాడని ఇతర పార్టీల నుంచి నాయకులు బిజెపి పార్టీలో చేరడానికి వెనకాడుతున్నారు. బిజెపి పార్టీ అధిష్టానం ఈటెల రాజేందర్ ను నమ్ముకుని కొంతమంది సీనియర్ నాయకులను పక్కన పెట్టడంతో బిజెపి పార్టీ చాలా నష్టపోయిందని జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఎక్కడ కూడా గట్టి పోటీ ఇస్తుందా అన్న సందేహం కార్యకర్తలకు నాయకులకు రావడం చూస్తుంటే ఈటెల రాజేందర్ ను బిఆర్ఎస్ పార్టీ నాయకులే బిజెపి పార్టీకి పంపించి బిజెపి పార్టీలో ఒక్కొక్క నాయకుని కాంగ్రెస్ పార్టీలోకి పంపియడం అంటే ఈటెల రాజేందర్ రేవంత్ రెడ్డి మధ్య ఏవైనా ఒప్పందాలు జరిగాయా అని ప్రశ్నిస్తున్నారు. హుజురాబాద్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రాలేదంటే ఈటెల రాజేందర్ కు కాంగ్రెస్ పార్టీ

తరఫున రాజేందర్ ఎన్నికల్లో గెలవడానికి రేవంత్ రెడ్డి అండగా నిలచారని ప్రజలు గుసగుసలాడుతున్నారు. కాబట్టి ఈటెల రాజేందర్ ఒక్కొక్క నాయకున్ని కాంగ్రెస్ పార్టీలోకి పంపుతున్నాడా.? ఇలా అయితే బిజెపి పార్టీ పరిస్థితి ఏమిటి.?



బిజెపి ని నమ్ముకున్న కార్యకర్తలు, ఆర్ఎస్ఎస్ నాయకులు తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది ఉన్నారని అలాంటి వారి మనోభావాలను దెబ్బతీయడంలో కొంతమంది నాయకులు వెనకాడతలేరని ఆర్ఎస్ఎస్ బిజెపి భావాలు తెలవని ప్రతి నాయకుని బిజెపి పార్టీలో చేర్చుకోవడం వల్ల పార్టీ నష్టపోయిందని ఇప్పటికైన బిజెపి పెద్దలు ఏ పార్టీలో నుంచి నాయకులు వస్తున్న ఆలోచించి కండువాలు కప్పాలని పార్టీ బలపడుతుందా వారి వల్ల నష్టపోతుందా అని ఆలోచించాలని కొందరి వల్ల పార్టీ చాలా నష్టపోయిందని జరిగిందేదో జరిగింది జరగబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీని గట్టెక్కించే బాధ్యత ఎవరు తీసుకుంటారో చూడాలి .

# ఈసారి ప్రభుత్వం ఏదైనా గంగపుత్రులకు మంత్రి యోగం

**ముషీరాబాద్ సిట్టింగ్ ఎమ్మెల్యేగా మరోసారి రేసులో ముఠా గోపాల్**

**అదే నియోజకవర్గం నుంచి బీజేపీ బరిలో నిలిచిన పూస రాజు**

**మెట్టు సాయికి తృటిలో మిస్సైన గోషామహల్ టిక్కెట్**

**కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే టీపీసీసీ ఫిషర్మెన్ సారథికి కేబినెట్ హోదా**

**(తేజవ్యాస్ బెస్త- ప్రశ్న న్యూస్ స్టేట్ బ్యూరో)**



తెలంగాణలో రాజకీయాలు వేడెక్కాయి. ఇప్పటికే ఎన్నికల ప్రచారం సగం ముగిసింది. ఈ మేరకు మరో 15 రోజుల్లో పోలింగ్ జరగనుంది. ఈసారి ఎన్నికల రసవత్తరంగా సాగుతున్నాయి. ఏ పార్టీ అధికారంలోకి రానుందో స్పష్టంగా తెలియని పరిస్థితి. మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడినా, కొత్తగా బీజేపీ, కాంగ్రెస్ సర్కార్లు ఏర్పడినా గంగపుత్రులకు మంత్రి పదవి గ్యారెంటీ అని తెలుస్తోంది.

### బీఆర్ఎస్ - ముఠా గోపాల్..

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొత్తలో 2014లో తొలిసారిగా ముఠా గోపాల్ పోటీ చేశారు. 2018 ముందస్తు ఎన్నికల్లో మొదటిసారిగా ఎమ్మెల్యేగా గెలిచి ముషీరాబాద్ తరఫున అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఇప్పుడు ముచ్చటగా మూడోసారి గులాబీ పార్టీ అభ్యర్థిగా కారు గుర్తుపై ముఠా గోపాల్ మరోసారి పోటీలో నిలిచారు.

డెబ్బై ఏళ్ల సీనియర్ శాసనసభ్యుడు ముఠా గోపాల్, మరోసారి ముషీరాబాద్ ను గెలిచి ఈసారి మంత్రి కావాలని నియోజకవర్గ ఓటర్లు భావిస్తున్నారు. చాలా ఏళ్లుగా తమ నియోజకవర్గం తరఫున మంత్రి లేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈసారైనా బీఆర్ఎస్ ప్రభుత్వంలో ముఠా గోపాల్ ను మంత్రిగా చూడాలని ఆశిస్తున్నామన్నారు.

### బీఆర్ఎస్ బీసీ సెల్ స్టేట్ ప్రెసిడెంట్..

2014లో అప్పటి తెరాస బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా ముఠా గోపాల్ బాధ్యతలు స్వీకరించారు. ఇదే సమయంలో ముషీరాబాద్ అసెంబ్లీ ఇంఛార్జిగా పనిచేశారు. 2018లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తాజాగా బీఆర్ఎస్ బీసీ సెల్ తెలంగాణ సారథిగా విధులు కొనసాగిస్తున్నారు. గతంలో హైదరాబాద్ కార్పోరేషన్ ఎన్నికల్లో ఇప్పటి బీజేపీ ఓబీసీ జాతీయ అధ్యక్షుడు కే.లక్ష్మణ్ పై కార్పోరేటర్ గా గెలిచారు. తర్వాత హైదరాబాద్ జోనల్ ఆర్టీసీ ఛైర్మన్ గానూ విధులు నిర్వర్తించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కనీస వేతనాల కమిటీ ఛైర్మన్ గానూ ముఠా గోపాల్ పనిచేశారు.

### బీజేపీ - పూస రాజు..



రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన పూస రాజు బీజేపీలో జాతీయ నాయకుడిగా గుర్తింపు పొందారు. తన తండ్రి ముషీరాబాద్ నియోజకవర్గంలో స్టార్ కాంగ్రెస్ లీడర్. ఆయన టిక్కెట్ ఇవ్వకుండా పార్టీ మొండి చేయిచ్చింది. ఎట్టకేలకు పూస రాజు ముషీరాబాద్ బీజేపీ తరఫున 2023 సాధారణ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నారు.

ఇప్పటికే తెలంగాణ బీజేపీలో వివిధ హోదాల్లో పనిచేసిన రాజు, ప్రస్తుతం ఓబీసీ జాతీయ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా కొనసాగుతున్నారు. కేంద్రంలోని కాషాయ పెద్దలు ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా, జేపీ నడ్డా సహా ఇతర అగ్రనేతలతో సన్నిహిత్యం ఉంది. మరోవైపు రాష్ట్రంలోని బీజేపీ అగ్రనేతలు కిషన్ రెడ్డి, కే.లక్షణ్ పూర్తి సహాయ సహకారాలు పూస రాజుకు ఉండటం అదనపు బలంగా నియోజకవర్గ బీజేపీ నేతలు అభిప్రాయపడ్డారు.

2014లో బీజేపీ తరఫున లక్ష్మణ్ గెలుపొందారు. మరోసారి 2018లో బీజేపీ ముషీరాబాద్ గెలిస్తే పూస రాజు అసెంబ్లీలో అడుగుపెట్టడం ఖాయంగా తెలుస్తోంది. కాషాయ పార్టీ పట్ల నిబద్ధత, పనితనం, ప్రజలతో మమేకం, ఢిల్లీ అగ్రనేతలతో సంబంధాలు పూస రాజుకు కలిసొచ్చే అంశాలుగా కార్యకర్తలు విశ్వాసం వ్యక్తం చేశారు.

### బీజేపీ బీసీ ముఖ్యమంత్రి, మంత్రులు.

ఇప్పటికే తెలంగాణ భాజపాలో బీసీ సీఎం నినాదంపై సాక్షాత్తు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ మేరకు బీజేపీ ప్రభుత్వం వస్తే బీసీ సీఎంతో పాటు అనేక మంత్రి బీసీలు మంత్రులుగా ఎంపిక కానున్నారు. ఇదే జరిగితే గ్రేటర్ హైదరాబాద్ బీజేపీ నుంచి బీసీ ఎమ్మెల్యేగా పూస రాజుకు రాష్ట్ర మంత్రిగా ఉజ్వల భవిష్యత్ ఉందని నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. బీజేపీ నుంచి రాష్ట్ర మంత్రిగా ఎంపిక అవకాశం ముషీరాబాద్ కు రావాలని అక్కడి కార్యకర్తలు, నాయకులు, పార్టీ క్యాడర్, మద్ధతుదారులు కోరుకుంటున్నట్లుగా సమాచారం.

### కాంగ్రెస్ - మెట్టు సాయికుమార్..

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఫిషర్ మెన్ విభాగం ప్రెసిడెంట్ గా కొనసాగుతున్న మెట్టు సాయి కుమార్, గోషామహల్ కాంగ్రెస్ టిక్కెట్ ఆశించారు. కానీ గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతున్నామని, ప్రత్యేక కారణాల వల్ల టిక్కెట్ కేటాయించలేకపోయామని రేవంత్ రెడ్డి అన్నారు.

### మెట్టుకు గోషామహల్ టిక్కెట్ మిస్..

ఖైరతాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిగా పీ.విజయారెడ్డి, రోహిన్ రెడ్డి పోటీ పడగా ఖైరతాబాద్ కు విజయారెడ్డి, సమీప నియోజకవర్గం అంబర్ పేటను రోహిన్ రెడ్డికి కేటాయించారు. అంబర్ పేట టిక్కెట్ ఆశించిన టీపీసీసీ మహిళా ప్రెసిడెంట్ మొగిలి సునీత ముదిరాజ్ ను బుజ్జగించి గోషామహల్ కాంగ్రెస్ టిక్కెట్ ఇచ్చారు. ఈ క్రమంలోనే సాయికుమార్ కు టిక్కెట్ కేటాయించలేకపోయినట్లు గాంధీ భవన్ వర్గాలు పేర్కొన్నాయి. అయితే గత రెండుసార్లు ప్రభుత్వం ఏర్పాటు చేయలేకపోయిన



కాంగ్రెస్, ఈసారి అధికారమే లక్ష్యంగా పావులు కదుపుతోంది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయంగా ఏఐసీసీతో పాటు టీపీసీసీ అగ్రనేతలు స్పష్టం చేస్తున్నారు.

గత కొన్నాళ్లుగా ప్రభుత్వంపై, అధికార పార్టీ విధానాలపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేసేందుకు కృషి చేశారు. ఈ మేరకు తెలంగాణలోని మత్స్యకారులను కాంగ్రెస్ వైపు ఏకం చేసేందుకు కృషి చేస్తున్నారు.

ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైతే టీపీసీసీ ఫిషర్మెన్ కాంగ్రెస్ తరఫున మెట్టు సాయి కుమార్ కు కీలకమైన పదవి కట్టబెట్టి, కేబినెట్ ర్యాంక్ ఇస్తారని నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు భావిస్తున్నాయి. ఫలితంగా కాంగ్రెస్ పార్టీ మత్స్యకారుల పక్షానే నిలుస్తుందని ఏఐసీసీ అగ్రనేతలు సోనియా, రాహుల్, మల్లిఖార్జున ఖర్గే రుజువు చేసినట్లు అవుతుందని గాంధీ భవన్ లో చర్చ జరుగుతుండటం కొసమెరుపు.

### మెట్టు సాయికి సముచితమైన స్థానం : రేవంత్ రెడ్డి

మనందరికీ తెలుసు. ఈ ప్రాంతంలో మన సాయి, ఫిషర్మెన్ కమిటీ ఛైర్మన్, బెస్త వాళ్లకు టిక్కెట్ ఇవ్వలేకపోయినం. తప్పకుండా ప్రభుత్వంలో బెస్త సోదరులకు, గంగపుత్రులకు సముచితమైన స్థానం ఉంటుంది.

**- రేవంత్ రెడ్డి, పీసీసీ ప్రెసిడెంట్, తెలంగాణ**

# కేసీఆర్ కు చెమటలు పట్టిస్తున్న రెండు నియోజక వర్గాలు.

- గజ్వేల్, కామారెడ్డిలో భారీగా నమోదైన నామినేషన్లు.
- గజ్వేల్ లో 86 కామారెడ్డిలో 58 మంది పోటీలో ఉన్నారు.
- ఫలించని బుజ్జగింపులు, విత్ డ్రాకు ససేమిరా
- కేసీర్ లో పెరుగుచున్న అసహణం
- రంగంలోకి దిగిన కేటీఆర్, కేసీఆర్.
- గజ్వేల్ లో నిరుద్యోగులు, మల్లన్న సాగర్ ముంపు బాధితుల నామినేషన్లు వేయగా కామారెడ్డిలో మాస్టర్ ప్లాన్ భాదితులు, అమరవీరుల కుటుంబ సభ్యులతో ముప్పు



పోలింగ్ సమయం దగ్గర పడుతున్న కొద్ది బీఆర్ఎస్ అధినేత తెలంగాణ సీఎం కేసీఆర్ కు కొత్త తలనొప్పి మొదలైన్నాయి. ముఖ్యంగా కేసీఆర్ పోటీ చేస్తున్న గజ్వేల్ , కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గాల్లో గెలుపు పై ధీమా గానే ఉంటు వచ్చిన కేసీఆర్ ఇప్పుడు మాత్రం ఆందోళణ పడుతున్నారు.దీనికి కారణం ఆ రెండు నియోజక వర్గాల్లో పెద్ద ఎత్తున అభ్యర్థులు ఎన్నికల్లో నామినేషన్ వేయడమే. మంగళవారం కొంత మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకోగా, గజ్వేల్ లో 86 మంది కామారెడ్డిలో 58 మంది పోటీలో ఉన్నారు. వారిలో మెజారిటీ అభ్యర్థులను పోటీ నుంచి తప్పించేందుకు బీఆర్ఎస్ నాయకులు అనేక విధాలుగా ప్రయత్నించిన, ఫోన్ చేసి బుద్ధగించినను వారు మాత్రం పోటీ నుంచి విరమించుకునేందుకు నిరాకరిస్తు ఉండడంతో, ఈ విషయంలో ఏం చేయాలనే విషయంపై కేసీఆర్ సైతం ఆలోచనలో పడ్డారట. ఈ మేరకు అక్కడ పరిస్థితులను చక్కదిద్దేందుకు మంత్రులు కేటీఆర్, హరీష్ రావులకు బాధ్యతలు అప్పగించారని సమాచారం. దీంతో పోటీలో ఉన్న అభ్యర్థులకు స్వయంగా కేటీఆర్, హరీష్ రావు లు ఫోన్లు చేసి నచ్చచెప్పే ప్రయత్నం చేస్తు నామినేషన్లు ఉపసంహరించుకుంటే మీకు మేలు చేస్తామని అనేక ఆఫర్లు ఇస్తున్నారని సమాచారం. కొంతమంది ఆఫర్లకు ఓకే చెబుతున్న, ఎక్కువ మంది ససేమిరా అనడంతో వారికి నచ్చ చెప్పే విధంగా కొంత మంది కీలక నేతలను రంగంలోకి దింపారనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఇప్పుడు నామినేషన్ వేసి పోటీలో ఉన్న వారిలో ఎక్కువ మంది బీఆర్ఎస్ విధానాల వల్ల నష్టపోయిన సాధారణ వ్యక్తులే కావడం , కేసీఆర్ మీద పోటీ చేసి తమ ఇబ్బందులను వెలుగులోకి తేవాలనే ఉద్దేశంతోనే వీరంతా నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు ఒప్పుకోవడం లేదట. ముఖ్యంగా గజ్వేల్ లో నామినేషన్లు వేసిన వారిలో మల్లన్న సాగర్ ముంపు బాధితులు , నిరుద్యోగులే ఉన్నారు. ఇక కామారెడ్డిలో మాస్టర్ ప్లాన్ లో భూములు కోల్పోయిన రైతులు , అమరవీరుల కుటుంబ సభ్యులు పోటీ చేస్తున్నారు. అయితే ఇప్పుడు పోటీలో ఉన్న వారి కారణంగా గెలుపు పై పెద్దగా ప్రభావం కనిపించక పోయినను, మెజారిటీ తగ్గుతుందని బీఆర్ఎస్ అంచన వేస్తోంది. అందుకే వీలైనంత ఎక్కువ మందితో నామినేషన్లు ఉపసంహరించుకునేల ప్రయత్నాలు చేస్తున్నారు. మరి ఎంత మంది నామినేషన్లను ఉపసంహరించుకుంటారో వేచిచూడాల్సిందే.

# శ్రీవారిని దర్శించుకున్నఅవినాష్

**తిరుమల** తిరుమల శ్రీవారిని దేవినేని అవినాష్ దర్శించు కున్నారు స్వామివారి దర్శనం కోసం తిరుమలకు వచ్చినాయన ఇవాళ స్వామికి జరిగే నైవేద్య విరామ సమయంలో ఆమె లోకి వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. మరో సారి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, జగన్మోహన్ రెడ్డి పరిపాలనను ప్రజలు స్వాగతి స్తున్నారని, సంక్షేమ పథకాలే వైసిపి ప్రభుత్వాన్ని గెలిపిస్తాయని దేవినేని అవినాష్ అన్నారు. టిటిడి అధికారులు దేవినేని అవినాష్ కు దగ్గరుండి దర్శనం ఏర్పాట్లు చేయడం జరిగింది.

# రూపారంపేట శివాలయం రహదారికి మహర్దశ

**- సిమెంటు రోడ్డును ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే ఎమ్మెల్సీ**

**- 3 కోట్ల రూపాయల పైగా ఖర్చుతో సిమెంట్ రోడ్డు నిర్మాణం**

**బద్వేలు** బద్వేలు రూపారం పేట శివాలయానికి సిమెంట్ రోడ్డు నిర్మించారు. ఇందుకు దాదాపు మూడు కోట్ల రూపాయల పైగా ఖర్చు చేశారు. రూపారం పేట శివాలయానికి వందల సంవత్సరాల చరిత్ర ఉంది. ఈ ఆలయానికి వెళ్లేందుకు సరైన రహదారి మొదటినుంచి లేదు. కార్తీక మాసంలో శివాలయానికి వందల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ప్రతి వర్షాకాలంలో ఈ రహదారి దారుణంగా తయారవుతుంది. రహదారి గురించి బద్వేలు మాజీ ఎమ్మెల్యే వైకాపా ఎమ్మెల్సీ డి సి గోవింద్ రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేశారు. బద్వేలు నెల్లూరు రోడ్డు జాతీయ రహదారి నుండి శివాలయం అవతలి వరకు రోడ్డు నిర్మాణం మొట్టమొదటిసారి చేశారు. బుధవారం ఈ రహదారి నీ కడప పార్లమెంట్ సభ్యుడు వై.ఎస్ అవినాష్ రెడ్డి బద్వేలు మాజీ ఎమ్మెల్యే వైకాపా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా సంయుక్తంగా ప్రారంభించారు పండుగ వాతావరణంలో ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆడా చైర్మన్ సింగ సాని గురు మోహన్ బద్వేలు మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి వైస్ చైర్మన్ లు గోపాల్ స్వామి సాయి కృష్ణ మున్సిపల్ కమిషనర్ కె.వి కృష్ణారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మునయ్య, వైసిపి నాయకులు సింగ సాని శివయ్య సుందర రామిరెడ్డి ఇంకా పలువురు నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# రేషన్... పరేషాన్

**బద్వేలు** ఇంటింటికి రేషన్ పంపిణీ చేసే వాహనాలు ఒక్కొక్కటి నీచిపోతున్నాయి దీనివల్ల రేషన్ కార్డ్ దారులు పలు ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వం ఇచ్చే డబ్బులు సరిపోకపోవడంతో వాహనాలు నడిపేందుకు డ్రైవర్లు ముందుకు రావడం లేదు కడప జిల్లా వ్యాప్తంగా 366 వాహనాలు ఉండగా అన్ని రేషన్ పంపిణీ చేస్తున్నాయని అధికారులు నమ్మ పలుకుతున్నారు కానీ క్షేత్ర స్థాయిలో పరిస్థితి మరో విధంగా ఉంది బద్వేలు నియోజకవర్గంలోని పలు మండలాల్లో చాలా వాహనాలు నిలిచిపోయాయి వాటిలో కొన్ని వాహనాలు పోలీస్ స్టేషన్ల ఆవరణలో ఉన్నాయి ఇంటి వద్దకే వచ్చి రేషన్ అందిస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చెప్పడం జరిగింది అట్టహాసంగా వాహనాలు ప్రారంభించారు కానీ వాటిలో చాలా వరకు పక్కనుండిపోయాయి ముఖ్యమంత్రి ఇచ్చిన మాట క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు ఎం డి యు వాహనాలు కొత్తగా ప్రవేశపెట్టినప్పుడు కేవలం కొన్ని నెలలు మాత్రమే రేషన్ కార్డుదారులకు సేవలు అందించారు రాను రాను వాహన డ్రైవర్లకు అందించే సొమ్ము గిట్టుబాటు కాకపోవడంతో వాటిని నిలిపివేస్తున్నారు ప్రతి రెండు వేల రేషన్ కార్డులకు ఒక ఎం డి యు వాహనాన్ని కేటాయించారు కొన్నిచోట్ల సెల్ ఫోన్ లకు సమాచారం ఇచ్చి రేషన్ పంపిణీ చేసేవారు ఇప్పుడు అలా లేదని చెప్పడంతో రేషన్ దుకాణాల వద్ద వినియోగదారులు గంటల తరబడి సరుకు కోసం వేచి చూడవలసి వస్తుంది వాహనాల నిర్వహణ ఖర్చులు కూలీల సమస్య ఎక్కువగా ఉన్నందున క్రమంగా ఎం డి యు నిలిపివేస్తున్నారు నెలకు ఒక్క వాహనం నిర్వాహనకు 21 వేల రూపాయలు కేటాయించగా 3 వేల రూపాయలు ఫైనాన్స్ కింద తీసుకొని 18 వేల రూపాయలు ఇస్తున్నారు వాహనానికి మరమ్మతులు చేయించాలన్న ఇతర ఏ సమస్య వచ్చినా ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం ఉండదు వీటితోపాటు ఆన్లైన్ చేయడం డబ్బులను తిరిగి డీలర్ కు అప్పగించడం సమస్యగా మారింది ప్రభుత్వం ఇచ్చే డబ్బులు డీజల్ కూలీల ఖర్చులకే సరిపోవడం లేదని నిర్వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎం డి యు వాహనాల వల్ల రేషన్ కార్డు దారులకు ఎలాంటి ఉపయోగం లేదని వినియోగదారులు అంటున్నారు కొత్తగా తాత్కాలికంగా డ్రైవర్లను తీసుకొని నిలిచిపోయిన వానాలను తిరిగి నడిపేందుకు ఉన్నతాధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు గాని సరైన ఫలితాలు రావడం లేదు ఎం డి యు వాహనాలు నడిపేందుకు డ్రైవర్లు ముందుకు రావడం లేదు

## ఈ నెల 17న తెరుచుకోనున్న
# అయ్యప్ప స్వామి ఆలయం



**తిరువనంతపురం** : కేరళలోని శబరిమల అయ్యప్ప స్వామి ఆలయం ఈ నెల 17న తెరుచుకోనుంది. ఈ ఏడాది మండల- మకరవిళక్కు వేడుకలు శుక్రవారం నుంచి ప్రారంభమవుతాయి. అయ్యప్ప స్వామి భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు కేరళ మంత్రి కే రాధాకృష్ణన్ మంగళవారం చెప్పారు.భక్తుల సౌకర్యం కోసం అధునాతన సాంకేతికతను వినియోగిస్తున్నట్లు తెలిపారు. భక్తుల రద్దీని నియంత్రించేందుకు డైనమిక్ క్యూ కంట్రోల్ సిస్టమ్‌ను అమలు చేస్తున్నామన్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.సంజయ్ ని గెలిపించాలని వినూత్న రీతిలో సతీమణి ప్రచారం



**కోరుట్ల** 25 వ వార్డులో బీఆర్ఎస్ కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల డా.సంజయ్ ని గెలిపించాలని వినూత్న రీతిలో పలు కోసం డాక్టర్ సంజయ్ సతీమణి కల్వకుంట్ల దీప్తి ప్రచారం నిర్వహించారు. బుధవారం ఈ సందర్భంగా పట్టణంలోని 25 వార్డులో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గెలుపుకైసంజయ్ సతీమణి కల్వకుంట్ల దీప్తి ఇంటింటికి తిరుగుతూ బీడీలు చుట్టుతూ , కూరగాయలు కోస్తూ వినూత్నంగా ప్రచారం నిర్వహించి పలువురిని ఆకర్షించుకున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు లబ్ది పొందే పథకాలను చేపట్టారన్నారు.ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు ఈ ప్రచారంలో దీప్తి తోపాటు మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య అనిల్, కౌన్సిలర్లు ఎంబెరి నాగభూషణం, బలిజ పద్మ ,ఆడెపు కమల,యాటం పద్మ , కో ఆప్షన్ సభ్యురాలు రెంజర్ల కళ్యాణి, మాజీ కౌన్సిలర్ గంద్ర శిల్ప,నాయకులు సయ్యద్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# యద్దనపూడి సేవాస్ఫూర్తిని

### - ఆదర్శంగా తీసుకోవాలి!
### - 95 వ జయంతి సభలో వక్తల పిలుపు!



**తాడేపల్లిగూడెం** యద్దనపూడి సూర్యనారాయణమూర్తి పాటించిన వృత్తి విలువలను , సేవాస్ఫూర్తిని నేటితరం పాత్రికేయులు ఆదర్శంగా తీసుకోవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సుప్రసిద్ధ పాత్రికేయులు , సంఘసేవకులు కీ.శే. యద్దనపూడి సూర్యనారాయణమూర్తి 95 వ జయంతి కార్యక్రమం బుధవారం శాఖా గ్రంథాలయంలో జరిగింది.ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఐ.జే.యు. జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్ అధ్యక్షత వహించారు. స్వాతంత్ర్యోద్యమ కాలంనుండి ప్రజాజీవితంలో కొనసాగిన యద్దనపూడి ఐదారు దశాబ్దాల పాటు పత్రికారంగంలో సేవలు అందించారని , లలిత కళాసమితి వ్యవస్థాకునిగా సంగీత , నృత్య కార్యక్రమాలు నిర్వహించి తాడేపల్లిగూడెం పట్టణ సాంస్కృతిక స్థాయిని పెంచడంలో కీలక పాత్ర పోషించారని సోమసుందర్ వివరించారు. యద్దనపూడి పాటించిన వృత్తి విలువలను ఆచరించడం ద్వారా వృత్తి గౌరవాన్ని పెంపొందించు కావాలని సోమసుందర్ కోరారు.త్యాగరాజ గానసభ అధ్యక్షుడు గరికపాటి బాపయ్యశర్మ మాట్లాడుతూ తాడేపల్లిగూడెంలో మౌలిక సదుపాయాల కల్పన గురించి నిరంతరం పోరాడిన ఘనత యద్దనపూడికి దక్కుతుందని అన్నారు. వార్తల ద్వారా సమస్యలను ఎత్తి చూపించడంతో పాటు ఆయా సమస్యల పరిష్కారానికి పట్టుదలతో ప్రజాప్రతినిధుల , అధికారుల వెంటబడి పనులు పూర్తయ్యేటట్లు కృషి చేసారని బాపయ్య శర్మ గుర్తుచేశారు. నేటితరం పాత్రికేయులు యద్దనపూడి సేవలను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.గ్రంథాలయాధికారి వి.శ్రీనివాస్ మాట్లాడుతూ యద్దనపూడి వంటి మహనీయుని జయంతిని గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ప్రతి ఏటా నిర్వహించడం సంతోషకరమని , అందుకు సహకరిస్తున్న కుటుంబ సభ్యులకు, ప్రెస్ క్లబ్ కు ధన్యవాదాలు తెలిపారు.యద్దనపూడి సూర్యనారాయణ మూర్తి చేసిన సేవలను స్మరిస్తూ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిక్కాల రామకృష్ణ, కార్యదర్శి మైలవరపు రవికిరణ్ , ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు తమ్మిసెట్టి రంగసురేష్ , ప్రెస్ క్లబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రవికుమార్ రాజు ప్రసంగించారు.యద్దనపూడి జయంతి సందర్భంగా కుటుంబసభ్యులు ప్రతిఏటా నిర్వహిస్తున్న సీనియర్ పాత్రికేయుల సత్కారకార్యక్రమంలో భాగంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిక్కాల రామకృష్ణను , ప్రెస్ క్లబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎస్.రవికుమార్ రాజును ఘనంగా సన్మానించారు. శాలువా , నూతన వస్త్రాలు , పూలమాలలతో సన్మానించారు. అంతకుముందు తాలూకా ఆఫీస్ సెంటర్లో యద్దనపూడి విగ్రహానికి జిల్లా రంగస్థల కళాకారుల సంక్షేమసంఘం అధ్యక్షుడు బొడ్డేపల్లి అప్పారావు , ఐజేయు జాతీయకార్యదర్శి డి .సోమసుందర్ , పాత్రికేయులు, కుటుంబసభ్యులు , పూలమాలలు వేసి నివాళులర్పించారు. యద్దనపూడి జోహార్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు వెలగల గాంధీరెడ్డి , సాల్మన్ రాజు , పాత్రికేయులు షేక్ ఖాదర్ మొహియుద్దీన్ , చిక్కాల రామకృష్ణ, మైలవరపు రవికిరణ్ , తమ్మిశెట్టి రంగ సురేష్ , రవికుమార్ రాజు, కే.వెంకటరత్నం , కే.ఆనంద్ కుమార్ , బి.దుర్గా ప్రసాద్ , ఆకుల ప్రసాద్, ఘంటా శ్రీనివాస్ , ఘంటా శివ , గారపాటి ప్రసాద్ , ఎస్.వి. లక్ష్మయ్య , శింగులూరి వీర్రాజు , యద్దనపూడి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## పెద్దహల్తి గ్రామంలో 42 లక్షలతో పూర్తయిన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం...



**పత్తికొండ** పత్తికొండ మండలం పెద్దహల్తి గ్రామంలో ఎమ్మెల్యే నిధులు 10 లక్షలు,గడప-గడపకు మన ప్రభుత్వం నిధులు 10 లక్షలు, మరియు మొదటి దశలో 22 లక్షలతో జలజీవన్ మిషన్ కింద పూర్తయిన పనులను గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి తో కలసి ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు,ఎంపిపి, మండల కన్వీనర్, వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# గో సంరక్షణ పథకానికి విరాళం



**శ్రీశైలం** శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న గో సంరక్షణ పథకానికి బుధవారం రోజు విరాళం గా సంగారెడ్డి జిల్లా వారు సి. రాములు కుటుంబ సమేతంగా 1,00,116/- విరాళాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని దేవస్థానం పర్యవేక్షకులు టి. హిమబిందుకు అందజేయడం జరిగింది అనంతరం దాతలకు స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలు లడ్డు ప్రసాదాలు జ్ఞాపికను అందజేయడం జరిగింది.

# ఏపీ నిట్‌లో ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు




**తాడేపల్లిగూడెం** గిరిజనుల హక్కుల కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం శ్వేత జాతీయులను ఎదిరించి పోరాటం సాగించిన మహోన్నత వ్యక్తి బిర్సా ముండా అని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి కొనియాడారు. సంస్థ ప్రాంగణంలోని పరిపాలనా భవనం వద్ద భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ వారి వలస వాదంపై తిరుగుబాటు చేసి తెల్లదొరలకు కంటి మీద కునుకులేకుండా చేసిన ఆదివాసీ నాయకుడు బిర్సా ముండా గురుంచి ప్రతి విద్యార్థి తెలుసుకోవాలన్నారు. ఆదివాసీలు చదువుకుని విద్యావంతులు కావాలని, వారిలో చైతన్యం తీసుకురావటంతోపాటు ఆదివాసీల ఐక్యతకు పాటుపడిన గొప్ప వీరుడు బిర్సా ముండా అని ప్రశంసించారు. భూమి కోసం, గిరి పుత్రుల బానిస బ్రతుకుల విముక్తి కోసం బ్రిటిష్ వారిపై సమర శంఖం పూరించిన విప్లవ యోధుడు బిర్సా ముండా అని, ఈయనను ముండా జాతి వారు భగవత్ స్వరూపంగా కొలుస్తారని వివరించారు. డీన్ అకడమిక్ డాక్టర్ కురుమయ్య మాట్లాడుతూ ఆంగ్లేయుల దోపిడీ వ్యవస్థ నుంచి ముండా జాతిని కాపాడటానికి తెల్లదొరలు తమ దేశం విడిచి వెళ్లిపోవాలని నినాదించటంతోపాటు అడవి మీద ఆధారపడే ఆదివాసీల హక్కుల కోసం ఉద్యమాలు చేసిన ఘనత బిర్సా ముండాకే దక్కుతుందని కొనియాడారు ముందుగా బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు డాక్టర్ వి.సందీప్, డాక్టర్ తలారి రేష్మా, వైద్యాధికారి ధర్మతేజ, సాస్ అసిస్టెంట్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఇంటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్దాం



**గోనెగండ్ల** గోనెగండ్ల బిసి కాలనీలో బాబు షూరిటీ -భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యూనిట్ ఇంచార్జి టీడీపీ యూత్ మండల అధ్యక్షులు రంగస్వామినాయుడు మాట్లాడుతూ మహానాడులో నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టోను ప్రతి ఇంటి తలుపు తడుతూ ప్రజలలోకి బలంగా తీసుకెళ్లి తెలుగుదేశం పార్టీ గెలుపునకు కృషి చేయాల్సిన బాధ్యత మన అందరిదీ అని అన్నారు.అధికార పార్టీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలనను,అరాచకాలను అన్యాయాలను ఎప్పటికప్పుడు వ్యతిరేకించాలి. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ చేపట్టే కార్యక్రమాలన్నీ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉంది.యువత ముఖ్యంగా సోసల్ మీడియా లో యాక్టివ్ గా ఉండాలి.తెలుగుదేశంపార్టీ నాయకులు,కార్యకర్తలు అందరు వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి.వైసీపీ అరాచకాలను సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలి.వాట్సప్,పేస్ బుక్ ద్వారా టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్ళాలి.గోనెగండ్ల బూత్ నెంబర్ -233 లో ప్రజలకు వివరిస్తూ రేపు సైకిల్ గుర్తుకు ఓటు వేస్తె ప్రతీ కుటుంబానికి చంద్రబాబు ఇచ్చే సంక్షేమ పథకాలు,18-60 ఏళ్ళ మధ్య వుండే ఇంట్లో వుండే ప్రతీ మహిళలకు ఆడబిడ్డ నిధి కింద నెలకు 1500,తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి సంవత్సరానికి ఒక్కొక్కరికి 15000 రూపాయలు,దీపం పథకం కింద సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ లు ఉచితం,జిల్లాలో మహిళలకు ఎక్కడికి బస్ లో ప్రయాణం చేసిన ఉచితం,ప్రతీ రైతుకు యేటా 20000,నిరుద్యోగ భృతి కింద నిరుద్యోగులకు ఒక్కొక్కరికి 3,000(బాబు షూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ)ఇవ్వడం జరుగుతుంది అని తెలియజేయడం జరిగింది.

# జమ్మూ కశ్మీర్‌లో ఘోర ప్రమాదం.. 30 మంది మృతి



**జమ్మూ కశ్మీర్ :** జమ్మూ కశ్మీర్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. దోడా జిల్లాలో ప్రయాణికులతో వెళ్తున్న బస్సు లోయలో పడిపోయింది. ఈ ఘటనలో సుమారు 30 మంది ప్రాణాలు కోల్పోయారు.బటోట్-కిష్త్వార్ జాతీయ రహదారిపై ట్రుంగల్-అస్సార్ సమీపంలో బుధవారం ఈ ఘటన చోటు చేసుకున్నట్లు జమ్మూ డివిజన్ కమిషనర్ రమేష్ కుమార్ తెలిపారు. బస్సు రోడ్డుపై నుంచి 300 అడుగుల లోతులో పడిపోయినట్లు చెప్పారు. ప్రమాద సమయంలో బస్సులో సుమారు 55 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ బృందం వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఇప్పటి వరకూ 25 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఘటనలో తీవ్రంగా గాయపడినవారిని దోడా, కిష్త్వార్ ప్రభుత్వ ఆసుపత్రులకు తరలిస్తున్నట్లు చెప్పారు. మరోవైపు గాయపడిన వారిని తరలించేందుకు హెలికాప్టర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడించారు.

# ఘనంగా జనజాతీయ గౌరవ దినోత్సవం

**తిరుపతి** బిర్సా ముండా జన్మదినాన్ని దేశమంతా జనజాతీయ గౌరవ దినోత్సవం జరుపుకోవడానికి కారణం ఒక గిరిజన వ్యక్తిగా స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటీష్ వారికి వ్యతి రేకంగా పోరాడి సమాజానికి ఎంతో మేలుచేసి నందునే అని జిల్లా కలెక్టర్ కె వెంకటరమణా రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం స్థానిక గిరిజన భవన్ లో జనజాతీయ గౌరవ దినోత్సవం ? 2023 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ , ఎం.ఎల్.సి. సిపాయి సుబ్రహ్మణ్యం , రాష్ట్ర ఎస్.టి.కమిషన్ మెంబర్ వడిత్యా శంకర్ నాయక్ , స్థానిక గిరిజన నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజానికి మేలు చేసిన వ్యక్తుల జన్మ దినం, వర్ధంతి రోజుల్లో వారిని గుర్తుచేసుకుని వారి ఆశయాలను, స్ఫూర్తిని మనం అనుసరించాలని అన్నారు. బిర్సా ముండా జీవించిన కాలం 25 సంవత్సరాలు అయినా 150 సంవత్సరాలు ముందు బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి , నేటి జార్ఖండ్ లో బీహార్ లో ఇప్పటికి దేవుడిగా పూజిస్తున్నారంటేనే చిన్న వయస్సులోనే దేశానికి ఎంత మేలు చేసివుంటారో మనకు అర్థం అవుతుందని, ఆయన జన్మదినాన్ని నేడు మనం జనజాతీయ గౌరవ దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. ఒక పేద గిరిజన కుటుంబంలో జన్మించి వ్యక్తి ఆనాడు చదువుకున్నందుకే విజ్ఞానంతో బ్రిటీష్ వ్యవస్థ చేస్తున్న అన్యాయాలపై పోరాడగలిగారని అన్నారు. అలాగే మన రాష్ట్రంలో అల్లూరి సీతారామరాజు ఇలా ఎందరో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడారని, ఆపోరాటానికి వారు చదువుకున్న విద్యే ప్రధాన కారణం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నేడు విద్యకు , వైద్యానికి ప్రత్యేక దృష్టి పెట్టి నాడు ? నేడు తో అన్నివసతులు అందుబాటులోకి తెచ్చిందని, అట్టడుగు వర్గాల వారు మహానుబావుల జయంతి, వర్ధంతుల రోజు గుర్తుచేసుకుని, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ను అంది పుచ్చుకుని విద్యార్థులు విద్యావంతులుగా దేశానికి కీర్తిని నింపడంతో పాటు ఉన్నతస్థాయికి ఎదగాలని అన్నారు.

# బాలుడిపై కోతుల గుంపు దాడి.. కడుపు చీల్చి, పేగులు బయటకు లాగి...



**అహ్మదాబాద్ :** కోతుల గుంపు ఒక బాలుడిపై దాడి చేశాయి. అతడి కడుపు చీల్చి, పేగులు బయటకు లాగి దారుణంగా చంపాయి. ఆ బాలుడ్ని రక్షించేందుకు స్థానికులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. గుజరాత్‌లోని గాంధీనగర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మంగళవారం సాల్కి గ్రామంలోని గుడి సమీపంలో పదేళ్ల దీపక్ ఠాకూర్ తన స్నేహితులతో కలిసి ఆడుతున్నాడు. ఇంతలో ఒక కోతుల గుంపు అతడిపై దాడి చేసింది.

ఆ బాలుడి మీదకు దూకిన కోతులు గోళ్లతో ఆ చిన్నారి కడుపు చీల్చి పేగులను బయటకు తీశాయి.కాగా, స్పందించిన స్థానికులు కోతుల దాడి నుంచి ఆ బాలుడ్ని రక్షించేందుకు ప్రయత్నించారు. అతడ్ని వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే ఆ బాలుడు అప్పటికే చనిపోయినట్లు డాక్టర్లు తెలిపారు. మరోవైపు ఆ గ్రామంలో జనంపై కోతులు దాడి చేయడం ఇది మూడో సంఘటన. ఈ నేపథ్యంలో గ్రామస్తుల ఆగ్రహంతో అటవీ శాఖ అధికారులు స్పందించారు. కోతులను పట్టుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు వెల్లడించారు

# దుర్గమ్మను దర్శించుకున్న నటి హన్సిక

**విజయవాడ :** సినీ నటి హన్సిక ఇంద్రకీలాద్రి అమ్మవారిని బుధవారం దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం వేద పండితుల చేత వేద ఆశీర్వచనం ఇప్పించి, అమ్మవారి చిత్రపటాన్ని లడ్డు ప్రసాదాన్ని అందజేసారు. హన్సిక మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉంది. గాజుల అలంకరణలో అమ్మవారిని దర్శించుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నా.మై నేమ్ ఇస్ శృతి మూవీ ప్రమోషన్స్ లో భాగంగా విజయవాడ వచ్చాను. నవంబర్ 17వ తేదీన వరల్డ్ వైడ్ గా నా చిత్రం రిలీజ్ కానుంది. ప్రేక్షకులందరూ నా చిత్రాన్ని ఆదరించాలని అమ్మవారిని కోరుకున్నానని అన్నారు.

# అన్ని వర్గాలలోని నిరుపేదలకు సాధికారతా కల్పించడం కోసమే సమగ్ర కుల గణన

### - మంత్రి చెల్లుబోయిన

**కాకినాడ** అన్ని వర్గాలలోని నిరుపేదలకు సామాజిక, సాధికారతా సురక్షను కల్పించడమే లక్ష్యంగా రాష్ట్రంలో బుధవారం నుండి సమగ్ర కుల గణన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతోందని రాష్ట్ర బీసీ సంక్షేమం, సినిమాటోగ్రఫీ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ తెలిపారు.కాకినాడ కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలు లో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో మంత్రి వేణుగోపాల కృష్ణ జిల్లాలో ఈ నెల 15వ తేదీ నుండి ప్రారంభిస్తున్న సమగ్ర కులగణన కార్యక్రమ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వెనుక బడిన తరగతులు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలతో పాటు అన్ని వర్గాలలోని పేదలకు విద్య, సంక్షేమం, నివాసం వంటి అంశాలలో ప్రాధాన్యత కల్పించే దిశగా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి కుల గణన ప్రక్రియకు శ్రీకారం చుట్టారని తెలిపారు. గత ఏప్రియల్ 11వ తేదీన మహాత్మా జ్యోతీభా పూలే జయంతి సందర్భంగా 139 బిసి కులలాతో పాటు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలు, ఉన్నత వర్గాలలో పేదరికంలో మగ్గుతున్న కులాలను గుర్తించి వారి సంక్షేమం, అభ్యున్నతి ప్రణాళికల రూపకల్పన చేపట్టేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో సమగ్ర కుల గణన కార్యక్రమ నిర్వహణకు నిర్ణయం ప్రకటించారని తెలిపారు. ఇందుకనుణంగా ఈ కుల గణన ప్రక్రియ ఈనెల 15వ తేదీ నుండి పవిత్రమైన కార్తీక మాసంలో సమున్నత ఆశయంతో ప్రారంభిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో తొలుత 5 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో పైలెట్ ప్రాతిపదికన ఈ కార్యక్రమాన్ని చేపట్టి, నిర్వహణ, విధాన పరమైన అంశాలను క్రోడీకరించి రాష్ట్రమంతటా ఈ బృహత్తర కార్యక్రమాన్ని అమలు చేస్తామని తెలిపారు. జాయింట్ కలెక్టర్లు నోడల్ అధికారులుగా వ్యవహరిస్తూ ఈ నెల 15, 16 తేదీలలో అన్ని జిల్లా కేంద్రాల్లో అన్ని కులాలకు చెందిన పెద్దలు, మేధావులు, కుల సంఘాల ప్రతినిధులు సంఘాల నేతలు, ప్రతినిధుల నుండి సలహాలు, సూచనలు స్వీకరిస్తారని, వీటిని కుల గణన కార్యక్రమంలో పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే కుల గణన కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 5 చోట్ల ప్రాంతీయ సదస్సులు నిర్వహిస్తున్నామని, ఈ నెల 17వ తేదీన రాజమహేంద్రవరం, కర్నూలులలోను, 20వ తేదీన విశాఖపట్నం, విజయవాడలలోను, 24వ తేదీన తిరుపతిలోను ఈ సదస్సులు జరుగతాయని మంత్రి తెలియజేశారు. నవరత్న ప్రాధాన్యతా కార్యక్రమాల ద్వారా పేదలకు ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి బాంధవుడిగా నిలిచారని, కుల గణన సమచారంతో ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ వర్గాలతో పాటు ఉన్నత వర్గాలలో పేదరికాన్ని అనుభవిస్తున్న కులాలకు కూడా సంక్షేమ ఫలాలను అందించేందుకు వీలుకానుందన్నారు. అన్ని కులాల సమాన స్థాయిని సాధించి, సామాజిక న్యాయానికి ఆంధ్రప్రదేశ్ చిరునామాగా నిలువబోతోదన్నారు. బిసి సంక్షేమ మంత్రిగా ముఖ్యమంత్రి సదాశయ సాధనలో ఆయన వెంట నడుస్తూ ఈ బృహత్తర, చారిత్రాత్మక ఘట్టంలో పాల్గొనడం తన అదృష్టమని మంత్రి వేణుగోపాల కృష్ణ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సమగ్ర కుల గణన కార్యక్రమంలో అన్ని కులాల, వర్గాల ప్రజలు చైతన్యవంతంగా పాల్గొని, ఆదర్శ సమ సమాజ సాధనలో భాగస్వాములు కావాలని మంత్రి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# వైభవంగా మహా శక్తి యాగం

**కాకినాడ** కాకినాడ శ్రీ పీఠంలో పరిపూర్ణానంద స్వామిజీ సంకల్పంతో ప్రారంభమైన మహా శక్తియాగం నేటి నుండి డిసెంబర్ 13వ తేదీ వరకు కార్తీకమాసం నెల రోజులు ఈ యాగం జరుగుతోంది. మొదటి రోజున సాయంత్రం నాలుగున్నర ప్రాంతంలో భానుగుడి నుండి పార్వతీ పరమేశ్వరుల పంచలోహ విగ్రహాలను పల్లకిలో ఉంచి రథయాత్ర చేపట్టారు ట్రాఫిక్ ఆంక్షలు నేపథ్యంలో భానుగుడి అయ్యప్ప స్వామి గుడి నుండి టూ టౌన్ సాయిబాబా గుడి వరకు యాత్ర సాగింది ఈ యాత్రలో వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు త్వరలో మహాశక్తి యాగం అనంతరం కాకినాడ ఆధ్యాత్మిక వేదిక కాబోతోందని స్వామి పరిపూర్ణానంద స్వామిజీ తెలిపారు

# బీజేపీ టార్గెట్ 23 సీట్లే.?

### హంగ్ లక్ష్యంగా

వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో ఎలాగైనా హంగ్ తీసుకు రావాలని తాము కింగ్ మేకర్ గా లేదా కింగ్ కావాలని బీజేపీ భావిస్తోంది. ఈమేరకు ఇప్పటికే కమలనాథులు డిసైడ్ అయ్యారు. అందుకే గతంలో బలంగా ఉన్నం రెండో స్థానంలో నిలిచిన, గత పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ సాధించిన సీట్లపైనే ఎక్కువ దృష్టి పెడుతోంది. ఈ జాబితాలో మొత్తం 23 సీట్లు ఉన్నాయని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. ఉత్తర తెలంగాణలో ముస్లింలు ఎక్కువగా ఉండడంతో అక్కడ బీజేపీ బలపడే ప్రయత్నం చేస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆదిలాబాద్, ముథోల్ వంటి చోట్ల రెండో స్థానంలో నిలిచింది. పార్లమెంట్ ఎన్నికల నాటికి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ లోక్‌సభ నియోజక వర్గాల పరిధిలో దాదాపుగా పన్నెండు స్థానాల్లో బీఆర్ఎస్ కంటే ఎక్కువ మెజార్టీ సాధించింది. ఈ స్థానాలన్నింటిలోను బీజేపీ గట్టిగా ప్రయత్నిస్తోంది.

### గ్రేటర్‌లో గెలుపుపై ధీమా

గ్రేటర్ పరిధిలో కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ మంచి ఫలితాలు సాధించింది. అక్కడ పలు నియోజక వర్గాల్లో బీజేపీ పరిస్థితి అంచనా వేసుకుని కొన్ని నియోజక వర్గాలపై గురి పెట్టింది. మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తి వంటి చోట్ల విజయానికి దగ్గరగా వచ్చి ఆగిపోతుంది. ఇలాంటి నియోజకవర్గాలన్ని ఎంపిక చేసుకుని బలమైన అభ్యర్థులు ఉన్నారనుకున్న చోట్ల గట్టి ప్రయత్నాలు చేస్తోంది. ఇక బలం తక్కువగా ఉన్న చోట, కొత్తగా పుంజుకోవడం అంత ఈజీ కాదని బీజేపీ భావిస్తోంది. అందుకే తమకు పట్టు, బలం ఉన్న చోట నెగ్గాలని భావిస్తోంది. ఈ ప్రణాళికలో భాగంగానే బీజేపీ 23 స్థానాలను ఎంపిక చేసుకుని వాటిపైనే దృష్టి కేంద్రీకరిస్తోంది. ప్రధాని, కేంద్ర మంత్రుల పర్యటనలు కూడా ఆ 23 నియోజకవర్గాలు కవర్ చేసేలా చూస్తోంది. మొత్తంగా బీజేపీ వ్యూహం పూర్తిగా హంగ్ లక్ష్యంతోనే సాగుతోందని అర్థమవుతోంది. మరి ముందు ముందు పరిస్థితులు ఎలా మారతాయో వేచిచూడాల్సిందే.

# ఢిల్లీ-దర్భంగా ఎక్స్‌ప్రెస్‌లో మంటలు

బయలుదేరుతుంది అని తెలిపారు.రైలులో ప్రయాణిస్తున్న కొందరు ఈ ఘటనపై స్పందించారు. బోగీలు మంటలు చెలరేగగా అతికష్టం మీద మేం అగ్ని ప్రమాదం నుంచి బయటపడ్డామని చెప్పారు. మంటలను ఆర్పడానికి రైలులో ఎలాంటి పరికరాలు, సాధనాలు లేవని తెలిపారు. ప్రాణాలు కాపాడుకోవాలని బయటపడే ప్రయత్నంలో కొందరు ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారని పీటీఓ రిపోర్ట్ చేసింది. రైలు అగ్నిప్రమాదానికి గురైన ఈ ఘటనలో కొంతమంది ప్రయాణీకులకు స్వల్ప గాయాలయ్యాయని ఎస్ఎస్పీ సంజయ్ కుమార్ వర్మ పీటీఐకి తెలిపారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయని ప్రాథమికంగా భావిస్తున్నారు. అగ్నిప్రమాదం సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది, రెస్క్యూ టీమ్ ప్రమాదం జరిగిన చోటుకు బయలుదేరారు. అయితే దాదాపు 3 రైలు కోచ్ లు మంటలు చెలరేగి దగ్ధమైనట్లు తెలుస్తోంది. రైల్వే శాఖ ఈ ఘటనపై విచారణ చేపట్టనుంది. ఇది మానవ తప్పిదమా, లేక టెక్నికల్ ప్రాబ్లంతో ప్రమాదం జరిగిందా అనేదానిపై స్పష్టతరాలేదు.

# ఇదీ నా ధైర్యం, దళారులు నాకు వద్దు

ఖాతాల్లోకి వెళ్లాయని డీబీటీ నాన్‌డీబీటీ ద్వారా రూ.4 లక్షల 10వేల కోట్లు అందించామన్నారు. కోవిడ్ సమయంలోనూ సంక్షేమ పథకాలు అందించన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.చంద్రబాబుకు ప్రజల సంక్షేమం పట్టదని.. చంద్రబాబు పాలనలో మోసాలు, వెన్నుపోటు, అబద్ధాలే అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉండి ఒక్కటైనా మంచి కార్యక్రమం చేపట్టలేదని కుప్పం ప్రజలకే నీళ్లు ఇవ్వని చంద్రబాబు ఇతర ప్రాంతాలను బాగు చేస్తారా అని ప్రశ్నించారు. కన్నతల్లికి అన్నం పెట్టనివాడు పిన్నతల్లికి బంగారు గాజులు కొనిస్తాడా? అంటూ ఎద్దేవా చేశారు. చంద్రబాబు సొంత మామక వెన్నుపోటు పొడిచారని ప్రజలకు వెన్నుపోట పొడవకుండా ఉంటారా అన్నారు. చంద్రబాబు మారానని చెబితే ఎవరూ నమ్మే పరిస్థితి లేదని ఎస్సీల్లో ఎవరైనా పుట్టాలనుకుంటారా, బీసీల తోకలు కట్ చేస్తానని అహంకారంగా మాట్లాడారన్నారు. మానత్వం లేని మనిషి చంద్రబాబు ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి తాను మారానని చంద్రబాబు చెబుతారన్నారు. ఎన్ని ట్యాబ్లెట్లు, ఇంజెక్షన్లు ఇస్తే చంద్రబాబులో మానవత్వం వస్తుందన్నారు. రాబోయే ఎన్నికల కోసం కేజీ బంగారం, బెంజ్ కారు ఇస్తామని చంద్రబాబు హామీలు ఇస్తారన్నారు. మంచి జరిగితేనే ఓటేయండని చెప్పే ధైర్యం తనకు ఉందని అన్ని వర్గాలకు మంచి చేశాం కాబట్టే ధైర్యంగా ఉన్నామన్నారు. తాను పొత్తులను నమ్ముకోలేదని తన ధైర్యం ప్రజలు అందుకే మధ్యలో దళారుల్ని పెట్టుకోలేదన్నారు. చంద్రబాబు తన మాటలు ఎవరూ నమ్మరని మరో నలుగురిని వెంటబెట్టుకుని వస్తున్నారన్నారు. చంద్రబాబు పేదలకు ఒక్క సెంటు భూమి కూడా ఇవ్వలేదన్నారు. చంద్రబాబుకు ప్రజల సంక్షేమం చంద్రబాబుకు పట్టదని పేద పిల్లలు ఇంగ్లీష్ మీడియంలో చదువుకోవడం చంద్రబాబుకు ఇష్టం లేదన్నారు. చంద్రబాబు మనవడు మాత్రం ఇంగ్లీష్ మీడియంలో చదువుకోవచ్చా అని ప్రశ్నించారు. చంద్రబాబు వ్యవస్థల్ని మేనేజ్ చేస్తారని ఆయన మనుషులు చాలామంది ఆయా వ్యవస్థల్లో ఉన్నారన్నారు.

# 30న వేతనంతో కూడిన సెలవు

పాల్గొననున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. రాష్ట్రంలో మొత్తం 1.06 లక్షల మంది ఉపాధ్యాయులుండగా సుమారు 80 శాతం మంది ఎలక్షన్ విధుల్లో పాల్గొనే ఛాన్స్ ఉంటుంది. అంతే కాకుండా ప్రభుత్వ పాఠశాలలను కూడా పోలింగ్ కోసం ఉపయోగించనున్నారు. ఈ క్రమంలో ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు ముందు రోజు మధ్యాహ్నమే చేరుకుంటారు. దీంతో ఆ రెండు రోజులను సెలవులుగా ప్రకటించనున్నారు.

# బీజేపీ పార్టీకి విజయశాంతి రాజీనామా

అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో విజయశాంతి హస్తం గూటికి చేరనున్నట్లు సమాచారం. గత కొంత కాలంగా విజయశాంతి బీజేపీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్న విషయం తెలిసిందే. పార్టీ వీడతారని ప్రచారం జరిగినప్పటికీ ఆమె ఇప్పటి వరకు స్పందించలేదు. తాజాగా, చివరకు బీజేపీకా రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. బండి సంజయ్‌ని పార్టీ అధ్యక్ష పదవి నుంచి తప్పించిన తర్వాత ఆమె అసంతృప్తిగా ఉన్న విషయం తెలిసిందే. మరోవైపు, తనకు పార్టీలో ప్రాధాన్యత ఇవ్వడం దక్కడం లేదనే అభిప్రాయంలో విజయశాంతి ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి కూడా బీజేపీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. అయితే, అసెంబ్లీ ఎన్నికల ముందు విజయశాంతి బీజేపీకి రాజీనామా చేయడం గమనార్హం.

### తెలంగాణల సెటిలర్స్ అన్న భావన లేదు

విజయశాంతి తెలంగాణల సెటిలర్స్ అన్న భావన లేదు. ఈ రాష్ట్రంలో ఉన్న బిడ్డలు ఎవరైనా తెలంగాణ ప్రజలే, ఆ ప్రజల ప్రయోజనాలు, భద్రత, తెలంగాణాల కాపాడబడి తీరాలన్న విధానం కచ్చితంగా సమర్థించబడవలిసినదే. కానీ తరతరాలు పోరాడిన మా తెలంగాణ ఉద్యమకారులు ప్రాంతేతర పార్టీలను ఎన్నికల పరంగా ఆమోదించరు.

అది, ఎప్పటికీ నిరూపితమైన వాస్తవం. అదే సమయంలో మరో అంశాన్ని తప్పక దృష్టిలో ఉంచుకోవాలి. ప్రాంతేతర పార్టీలను, అక్కడి ప్రాంతం నుండి వచ్చి.. ఇక్కడ ఉంటున్న తెలుగు బిడ్డలను ఒకే గాటన కట్టడం ఎంతమాత్రం సరికాదు. ఈ అంశం తెలంగాణల తెలుగుదేశం పార్టీకి కూడా అవగతమైన దృష్ట్యా ఎన్నికలకు ఇక్కడ దూరమైనట్లు తెలుస్తున్నది.

అట్లే ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో బీఆర్ఎస్ కూడా దూరం ఉన్నట్లు తెలుస్తున్నది వాస్తవం, పార్టీల ప్రయోజనాలు వేరు ప్రజా ప్రయోజనాలు వేరు. ఏ ప్రాంతం వారైనప్పటికీ, భారత జాతిగా వివిధ ప్రాంతాల ప్రజల మధ్య సంబంధాలు నిలబడేలా చేస్తూ ప్రజాస్వామిక వ్యవస్థలను కాపాడటం సమాఖ్య వ్యవస్థలో మనందరి విధి.

అందుకే, కోవిడ్ కష్టకాలంలో, ప్రాణాపాయంలో ఉండి అంబులెన్స్‌లల్ల వస్తున్న ఆంధ్ర ప్రాంత వైద్య అవసర బాధితులు హైదరాబాద్ హాస్పిటల్స్‌కు రాకుండా, సరిహద్దు చెక్ పోస్టుల వద్ద తెలియక పోలీసులు అడ్డుకున్న నాడు, వారిని తక్షణం వదలకుంటే, ఎంతటి కొట్లాటకైనా సిద్ధపడతానని చెప్పినది రాములమ్మేనన్న జ్ఞాపకం ఇప్పటికీ అందరికీ సజీవమే అని విజయశాంతి సోషల్ మీడియాలో వ్యాఖ్యానించారు.

# 2 దశాబ్దాల సచిన్ రికార్డు బద్దలు

రికార్డులు సృష్టించాడు. క్రికెట్ గాడ్, తన ఆరాధ్య దైవం సచిన్ టెండూల్కర్ ఎదుటే అతని మైదానంలోనే రెండు దశాబ్దాలుగా తన పేరిట ఉన్న రికార్డును విరాట్ బద్దలు కొట్టేశాడు. 2011 ప్రపంచకప్‌ను టీమిండియా సగర్వంగా అందుకున్న చోటే క్రికెట్ చరిత్రలోనే ఎవరికీ సాధ్యం కాని రికార్డు కింగ్ కోహ్లి వశమైంది. ముందుగా వన్డేల్లో సచిన్ 50వ శతకం రికార్డును బద్దలు కొట్టిన కోహ్లి ఒకే ప్రపంచకప్‌లో అత్యధిక పరుగులు చేసిన రికార్డును కూడా తన పేరిట లిఖించుకున్నాడు. వన్డే ప్రపంచకప్ 2003లో క్రికెట్ గాడ్ 673 పరుగులు చేయగా భారత్ వేదికగా 2023 ప్రపంచకప్‌లో ఈ రికార్డును బద్దలు కొట్టాడు. ఈ ప్రపంచకప్‌లో మొత్తం 10 ఇన్నింగ్స్‌ల్లోనే కోహ్లి 711 పరుగులు చేశాడు. ఇందులో మూడు సెంచరీలు ఉన్నాయి. ఆడిన పది ఇన్నింగ్సుల్లో విరాట్ మూడు సెంచరీలు, అయిదు అర్థ సెంచరీలు ఉన్నాయి. ఈ ప్రపంచకప్‌లో భీకర ఫామ్‌లో ఉన్న విరాట్ ఇప్పటికే 711 పరుగులు చేసి సత్తా చాటాడు. సెమీఫైనల్లో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 113 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సులతో 117 పరుగులు చేసి సత్తా చాటాడు. 2003 ప్రపంచకప్‌లో సచిన్ అద్భుత బ్యాటింగ్‌తో టీమిండియాను ఫైనల్ చేర్చాడు. ఆ మ్యాచ్‌లో పాకిస్థాన్‌తో సచిన్ ఇన్నింగ్స్ అతడి కెరీర్‌లోనే అద్భుత ఇన్నింగ్స్‌గా విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇప్పుడు ఈ ప్రపంచకప్‌లోనూ న్యూజిలాండ్‌తో సెమీఫైనల్లో చేసిన కోహ్లి సెంచరీ చేసి అలాంటి మన్ననలే పొందాడు. ఈ ప్రపంచకప్‌లో ఇప్పటికే అనేక రికార్డులను కోహ్లి తన పేరిట లిఖించుకున్నాడు. వన్డే క్రికెట్ చరిత్రలోనే 50 సెంచరీలు చేసిన తొలి ప్లేయర్?గా విరాట్ కోహ్లి నూతన చరిత్ర సృష్టించాడు. న్యూజిలాండ్‌తో జరిగిన సెమీఫైనల్‌లో సూపర్ ఇన్నింగ్స్ ఆడిన విరాట్ కోహ్లి సచిన్ రికార్డును అధిగమించాడు. ఇదే టోర్నీలో సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో సెంచరీ కొట్టి సచిన్ అత్యధిక సెంచరీల రికార్డును సమం చేసిన కోహ్లి కివీస్‌తో జరిగిన కీలకపోరులో సెంచరీతో మెరిశాడు. పదిహేనేళ్ల కెరియర్‌లో ఎన్నో రికార్డులను విరాట్ కోహ్లి నెలకొల్పాడు. మరెన్నో రివార్డులను అందుకున్నాడు. వన్డేల్లో ఇప్పటివరకు మొత్తం 50 సెంచరీలు చేసి లెజెండరీ క్రికెటర్ సచిన్ ఆల్‌టైమ్ రికార్డును అధిగమించాడు. తన సుదీర్ఘ ఇంటర్నేషనల్ కెరియర్‌లో 80 సెంచరీలు నమోదు చేశాడు కోహ్లి. వన్డేల్లో 50, టెస్టుల్లో 29, టీ20ల్లో ఒక శతకం చేశాడు. ఇప్పుడు సచిన్ రికార్డు బ్రేక్ చేశాడు. కోహ్లి క్రికెట్ జర్నీలో ఎన్నో మైలు రాళ్లు, ఎత్తుపల్లాలు ఉన్నాయి. ఎదురుదెబ్బలు తిన్నా ఎప్పటికప్పుడు ఆటను మెరుగుపరుచుకుంటూ ఉన్నత స్థానంలో ఉంటున్నాడు. 2023లో కోహ్లి అంతర్జాతీయ పరుగులు 1500 దాటాయి. ఏడు సెంచరీలు చేశాడు. ప్రపంచకప్ కంటే ముందు ఆసియా కప్‌లో పాకిస్థాన్‌తో అద్భుత శతకంతో అభిమానులను ఉర్రూతలూగించాడు. భారత్ వేదికగా జరుగుతున్న ప్రపంచకప్‌లో తనదైన ఆటతో అదరగొడుతున్నాడు. 10 ఇన్నింగ్స్‌ల్లో దాదాపు 90 సగటుతో 713కిపైగా పరుగులు సాధించాడు. అందులో మూడు శతకాలతో పాటు నాలుగు అర్ధసెంచరీలున్నాయి.

# 24 గంటల కరెంటు సరఫరాపై రేవంత్ సవాల్

ఇస్తున్నట్లు నిరూపిస్తే అటు కొడంగల్‌లో ఇటు కామారెడ్డిలో నామినేషన్ ఉపసంహరించుకుంటానంటూ ఛాలెంజ్ చేశారు. సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్ ఉపసంహరణకు టైం ఉందని ఈ లోపు కేసీఆర్ లాగ్ బుక్‌లతో రవాలాని అన్నారు.

# తెలంగాణ వచ్చాక నిజం సాగర్‌కు పూర్వ వైభవం

వేయాలని తెలంగాణ సీఎం కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా మనల్ని ఆంధ్రాలో కలిపితే 58 ఏండ్లు తెలంగాణ గోస పడ్డాం, 1969 ఉద్యమంలో 400 మందిని కాల్చివేశారని పేర్కొన్నారు. బోధన్ లో బుధవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఉద్యమ సమయంలో బోధన్ లో జరిగిన అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నాను, నాటి నుంచి నేటి వరకు తెలంగాణకు శత్రువే కాంగ్రెస్ పార్టీ అన్నారు. 2004 లో తెలంగాణ ఉద్యమాన్ని తీసుకొస్తే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రం ఇస్తమని చెప్పి పొత్తు పెట్టుకున్నది. కానీ ప్రభుత్వం ఏర్పడ్డాక ఓ ఏడాది అటూ ఇటూగా తెలంగాణ ఇవ్వాలె. కానీ 14 ఏండ్లు ప్రజల్ని ఎడిపించారని కేసీఆర్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇవ్వకుండా దోఖా చేసి, మోసం చేసి టీఆర్ఎస్ పార్టీని చీల్చాలని చూసిందని ఆరోపించారు. రాజీపడకుండా పులిలాగా కొట్లాడితే విధిలేని పరిస్థితుల్లో తెలంగాణ ఇచ్చింద్రు. వందల మందిని పొట్టన పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చిందన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్ట్ తో లక్ష్మి ఉండే జిల్లాగా నిజామాబాద్ జిల్లా ఉండేది. సమైక్య రాష్ట్రంలో నిజాం సాగర్ ప్రాజెక్ట్ ను ఎండబెట్టారు. సింగూరు నుంచి నీళ్లు రావాలని అనేక ఉద్యమాలు చేసిన రోజుల్ని గుర్తుచేసుకున్నారు. ఇప్పుడు ఏడాది పొడుగునా నిజాం సాగర్ నిండే ఉంటదని హామీనిచ్చారు.బోధన్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుదర్శన్ రెడ్డి ఇరిగేషన్ మంత్రిగా ఉండి కూడా గతంలో చుక్కా నీళ్లు తేలేదు, ఒక్క పైసా కూడా తీసుకురాలేదన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా షకీల్ గెలిచిన తర్వాత 72 కోట్ల రూపాయలతో కాలువలను బాగు చేయించారు. షకీల్ కట్టించిన చెక్ డ్యామ్ లతో భూగర్భ జలాలు పెరిగాయి. రైతుల బతుకులు బాగుండాలని బీఆర్ఎస్ వ్యవసాయ స్థిరీకరణ చేసింది. నీటి తీరువా బకాయిలు మాఫీ చేసి, శాశ్వతంగా రద్దు చేశాం. పెట్టుబడి సాయంగా రైతు బంధును ఇస్తున్నాం, రైతు బీమాతో రైతుల కుటుంబాలకు భద్రతనిస్తున్నం అని కేసీఆర్ పేర్కొన్నారు. గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు పెట్టి ధాన్యం కొనుగోలు చేసి డబ్బులు ఇస్తున్నాం. కాంగ్రెస్ పాలనలో ఎప్పుడన్నా రైతు బంధు పదం విన్నమా? అని ప్రశ్నించారు. కర్ణాటక, మహారాష్ట్రలోనే కాదు ఒక్క తెలంగాణలో తప్ప.. దేశంలోనే రైతు బంధు లేదన్నారు. కాంగ్రెస్ జాతీయ నేత రాహుల్ గాంధీనే స్వయంగా వాళ్లు అధికారంలోకి వస్తే ధరణిని తీసి బంగాళాఖాతంలో వేస్తామంటున్నారని గుర్తుచేశారు. లంచం ఇవ్వకుండా రైతు బంధు, రైతు బీమా, పంట కొనుగోళ్ల డబ్బులు ధరణి ద్వారానే డైరెక్ట్ గా వస్తున్నాయని ప్రజలు గుర్తించాలన్నారు. కాంగ్రెస్ గెలిస్తే ధరణి బంగాళాఖాతానికి రైతులు అరేబియా సముద్రానికి చేరతారని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి రైతులకు 24 గంటల కరెంట్ వేస్ట్ అంటడు. 3 గంటలు చాలంటడు. మాజీ పీసీసీ చీఫ్ ఉత్తమ్ రైతు బంధు వేస్ట్ అనడం కరెక్టేనా అని ప్రశ్నించారు. షకీల్ ఎమ్మెల్యేగా గెలిస్తే రైతు బంధు రూ.16 వేలు అవుతది. కాంగ్రెస్ గెలిస్తే కరెంటు కాట కలుస్తది..రైతు బంధుకు రాంరాం అన్నారు.ప్రధానమంత్రి మోదీ స్వరాష్ట్రం గుజరాత్ లో కూడా 24 గంటల కరెంటు లేదు. మేం 24 గంటలు కరెంట్ ఇస్తున్నాం. కేసీఆర్ 24 ఏండ్లాయె కొట్లాడబట్టి ఇంకెన్నాండ్లు కొట్లాడాలె జిందగీల నేనే కొట్లాడాల్నా? ఈసారి మీరే కొట్లాడాలే అని ప్రజలకు పిలుపునిచ్చారు. మంచిగున్న నిజాంసాగర్ ను ముంచిందే కాంగ్రెస్ మళ్లీ నిజాంసాగర్ కు పూర్వ వైభవం తెచ్చింది బీఆర్ఎస్ అన్నారు. బీడీ కార్మికులకు పెన్షన్ ఇస్తున్న ఒక్క రాష్ట్రం తెలంగాణ. మైనార్టీల కోసం రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీలు పెట్టుకుని నాణ్యమైన విద్య. హిందూ, ముస్లిం, క్రైస్తవులందరం కలిసి మెలిసి ఉండి పండుగలు చేసుకుంటాం అన్నారు.

# చంద్రబాబుకు గుండె సమస్య

అనారోగ్యం నుంచి కోలుకునేందుకు మందులు వాడాలని వైద్యులు సూచించారని కోర్టుకు తెలిపారు. ప్రస్తుతం మధమేహం అదుపులో ఉందని.. అయితే జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని వైద్యులు సూచించినట్లు కోర్టుకు మెమోలో తెలియజేశారు. చంద్రబాబు నాయుడు కంటి ఆపరేషన్, హెల్త్ కండీషన్ వివరాలకు సంబంధించిన నివేదికను న్యాయవాది సిద్ధార్థ లూథ్రా హైకోర్టుకు అందజేశారు. చంద్రబాబు నాయుడు కుడి కంటికి శస్త్రచికిత్స జరిగిందని తెలిపారు. చంద్రబాబు కంట్లో ఐదు వారాలపాటు చుక్కల మందు వేయించాల్సిన అవసరం ఉందని మెమోలో తెలిపింది. ఐదు వారాలపాటు ఇన్ ట్రా ఆక్యుకలర్ ప్రెజర్ చెకప్ తప్పనిసరి అని వైద్యులు సూచించినట్లు న్యాయవాది తెలిపారు. ఈమేరకు ఐదువారాలపాటు కంటి చెకప్ కోసం షెడ్యూల్‌ను కోర్టుకు అందజేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో చంద్రబాబు నాయుడుకు ఐదు వారాలపాటు విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించినట్లు న్యాయవాది కోర్టుకు తెలిపారు. చంద్రబాబు నాయుడు మరికొన్నిరోజులు వైద్యుల పర్యవేక్షణలో ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. అనారోగ్యం నుంచి కోలుకునేందుకు మెడిసిన్స్ వాడాల్సి ఉందని వైద్యులు సూచించారని చంద్రబాబు నాయుడు తరఫు న్యాయవాదులు మోమోలో కోర్టుకు తెలియజేశారు.

### బెయిల్ పిటిషన్ పై విచారణ గురువారానికి వాయిదా

చంద్రబాబు రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై బుధవారం ఉదయం హైకోర్టు విచారణ చేపట్టగా.. సీఐడీ తరఫు న్యాయవాదులు పాస్ ఓవర్ అడిగారు. అదనపు అఫిడవిట్ దాఖలు చేసేందుకు సమయం కావాలని కోరారు. దీంతో హైకోర్టు విచారణను మధ్యాహ్నం 12.15లకు వాయిదా వేసిన సంగతి తెలిసిందే. సీఐడీ తరఫు న్యాయవాది ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి అదనపు చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ చార్జిషీట్‌పై పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వినిపించారు. ఇదే సమయంలో చంద్రబాబు నాయుడు తరఫు న్యాయవాది ఆయన హెల్త్ నివేదికన మెమో రూపంలో కోర్టుకు అందజేశారు. సమయం అయిపోవడంతో గురువారానికి వాయిదా వేశారు.

### టీడీపీ ఖాతాల వివరాలు కోరామన్న సీఐడీ

సీఐడీ హైకోర్టులో అదనపు అఫడవిట్ లో తెలుగుదేశం పార్టీ ఖాతాలకు సంబంధించి వివరాలు కోరామని తెలిపింది. ఈ మేరకు ఇప్పటికే టీడీపీ కార్యదర్శికి నోటీసులు అందజేసినట్లు తెలిపింది. పార్టీల ఖాతాల వివరాలు ఇచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని కోరింది. పార్టీ బ్యాంక్ ఖాతాల వివరాలు ఇవ్వాలని కోరుతూ కార్యాలయ కార్యదర్శి అశోక్‌బాబుకు నోటీసులు అందజేసినట్లు తెలిపారు. ఈనెల 18లోగా వివరాలు ఇవ్వాలని అందులో పేర్కొన్నట్లు చెప్పారు.

# కారు గుర్తుకు ఓటేసి గెలిపించండి

- ప్రతి ఇంటికి సంక్షేమ అందిస్తుంది సీఎం కేసీఆర్
- భవిష్యత్ తరాలు బాగుండాలంటే కేసీఆర్ చేతులను బలోపేతం చేయాలి
- మరోసారి ఆశీర్వధిస్తే మరింత అభివృద్ధి చేస్తా
- ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



**తాండూర్** కారు గుర్తుకు ఓటేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బెల్లంపల్లిఎమ్మెల్యేఅభ్యర్థి దుర్గం చిన్నయ్య కోరారు.తాండూర్ మండలంలోని బోయపల్లి అంకుశం చౌటపల్లి త్రీ ఇంక్లైన్ నర్సాపూర్ బెజ్జాల గ్రామాల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. కేవలం ఎన్నికలకు ముందు డబ్బు సంచులతో వచ్చి పోటీ చేసేవారు కావలెనా, స్థానికంగా ఉండి అభివృద్ధి చేసే తాను కావాలెనా, అని ప్రజలే నిర్ణయించుకోవాలని కోరారు. గతంలోచెన్నూరులో కాంగ్రెస్ అభ్యర్థి వినోద్ నుఅక్కడి ప్రజలు నాలుగుసార్లు ఓడించారని, ఇప్పుడు బెల్లంపల్లి కి డబ్బు సంచులతో వచ్చి పోటీ చేస్తున్నాడని అన్నారు. వినోద్ కు కోట్ల డబ్బులు ఉండవచ్చాని,నాకు నియోజకవర్గ ప్రజలు ఉన్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో అభివృద్ధి పనులు చేయడంలో తన శక్తి వంచన లేకుండా కృషి చేశానన్నారు. నియోజకవర్గంలో ఎలాంటి సంబంధం లేని ప్రజల మధ్యలో ఉండని వ్యక్తి ఎన్నికలు వస్తేనే హైదరాబాద్ నుండి డబ్బు సంచులతో వచ్చి అక్కడక్కడ నోట్ల కట్టలతో తప్పుడు ప్రచారాలతో మభ్యపెట్టే వారి మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. చెన్నూర్ 4 సార్లు పోటీచేస్తే ఒక సారి గెలిచి మంత్రి ఆయన ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదని విమర్శించారు.ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే తాను కావాలా, ఎన్నికలు వస్తేనే ప్రజలను మాయమాటలతో మోసం చేసే అద్దె ఇంటి లాంటి ఆయన కావాలా ప్రజలు ఆలోచించాలని కోరారు.బీఆరెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తొమ్మిదిన్నర ఏళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్ దేనని చెప్పారు. మరోసారి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ కు పట్టం కట్టాలని ప్రజలను అభ్యర్థించారు. ఎంపిపి ప్రణయ్ కుమార్, జెడ్పిటిసి బాణయ్య, ఎంపిటిసి బుగ్గ ఆలయ కమిటీ చైర్మన్ మాసాడి శ్రీదేవి, సర్పంచులు బీమా సునీత, చీమల శంకర్, రాజమోగిలి, గాజుల సుజాత, ఉప సర్పంచులు రౌతు వెంకటేశం,కొత్తపల్లి బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి తాండూరి బాపూరావు,రామగోని మహీధర్ గౌడ్, మాసాడి నారాయణ, రుకుం తిరుపతి, రఘు, భాస్కర్ గౌడ్, రుకుం సంతోష్, మామిడాల రాజేశం,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పటిష్ట ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు

### - జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



**జగిత్యాల** ::జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా జిల్లా ఎన్నికల అధికారితో, ఇతర శాఖల సమన్వయంతో కలిసి పని చేస్తున్నామని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. తద్వారా జిల్లాలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణం కల్పిస్తున్నామన్నారు..

**జిల్లా లోని పోలింగ్ కేంద్రాలు** జిల్లాలో మొత్తం పోలింగ్ స్టేషను లు 927, సాధారణ పోలింగ్ స్టేషన్లు 676, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 251

**జిల్లాలో ఇప్పటి వరకు బైండోవర్ చేయబడిన వ్యక్తులు 3351** గతంలో ఎలక్ట్రోరల్ నేరాలకు పాల్పడ్డ వ్యక్తులను మరియు అందులో సహకరించిన వ్యక్తులను బైండోవర్ చేయడమైనదని, రౌడీ షీట్ కలిగిన వారిని కూడా ముందస్తుగా బైండోవర్ చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు

**స్వాధీన పరుచుకున్న వివరాలు :** ఇప్పటివరకు స్వాధీనపరచుకున్న నగదు 2,35,61,331 రూపాయలు తోపాటు మద్యం లీటర్ల లో 5,230 సుమారుగా అంచనా విలువ 24,66,749 రూపాయలు తెలిపారు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు..

**ఇతర సామాగ్రి:** 3962 సారీలు, 1228 టవల్స్ ,950 సారీ పెట్టి కోట్స్ ,1907 వైట్ షర్ట్స్, 32 హ్యాండ్ బ్యాగ్స్,140 హాట్ బాక్స్ ,104 క్లాక్స్, 21సీవింగ్ మెషీన్స్, మరియు ఇతర సామాగ్రి సుమారుగా అంచన విలువ 1,41,49,846 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు.సీజ్ చేసిన నగదు,మద్యం, గోల్డ్, ఇతర వస్తువుల విలువ మొత్తం విలువ 4,17,36,140 రూ

**చెక్ పోస్ట్ లు:** అన్ని ప్రభుత్వ శాఖల సమక్షంలో, సమన్వయము తో జిల్లా సరిహద్దుల్లో ఉన్న 9 చెక్ పోస్ట్ లలో 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండేలా ప్రణాళికతో ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు .అంతేకాకుండా మొబైల్ చెక్ పోస్టులను ను ఏర్పాటు చేయడంతో పాటు సర్ప్రైజ్ వెహికల్ చెకింగ్, నాక బంది వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

**లైసెన్సుడు ఆయుధముల డిపాజిట్ :** ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా నియామవళి అనుసారంగా లైసెన్సు కలిగిన ఆయుధములు అన్నియు డిపాజిట్ కొరకు అండర్ సెక్షన్ 144 సీఆర్పీసీ అనుసరించి నిషేధాజ్ఞలు జారీ చేయడం జరిగిందని , ఇప్పటికే జిల్లా లో ఉన్న మొత్తం 44 ఆయుధములు డిపాజిట్ చేయడం జరిగిందన్నారు..

**సోషల్ మీడియా పై నిఘా కొరకు 24×7 ఐటీ సభ్యుల తో కూడిన స్పెషల్ టీం:** అనవసరమైన విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే లేదా ఇతరులను కించపరిచే విధంగా ఉండేటువంటి పోస్టులు పెట్టే వారిపై వేగవంతమైన చర్యలు తీసుకునేందుకు గాను ఐటీ కోర్ టీం సభ్యులతో కూడిన స్పెషల్ టీం ను జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్ నందు ఏర్పాటు చేయడం జరిగిందని, కావున ఏదైనా వాట్సాప్ గ్రూప్లో లేదా ఇతర సోషల్ మీడియా లో పెట్టేటువంటి పోస్టులకు వాటి యొక్క గ్రూప్ అడ్మిన్లు బాధ్యత వహించవలసి ఉంటుందని ఎస్పీ స్పష్టం చేశారు.జిల్లా ప్రజలు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికలు నియమావళి పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణం లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ కోరారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100 కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

# ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన రాచకొండ సీపీ

**రాచకొండ :** రాచకొండ పోలీస్ కమిషనర్ డి.ఎస్ చౌహన్ బుధవారం నాడు కొత్త గూడ, పెద్ద అంబర్ పేట పోలీసు స్టేషన్ల పరిధిలోని పోలీసు చెక్ పోస్టులను సందరర్శించి ఎన్నికల భద్రత ఏర్పాట్లను పరిశీలించారు.

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో చేయాల్సిన తనిఖీల మీద సిబ్బందికి అవగాహన కల్పించారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని రకాల భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్టుగా కమిషనర్ పేర్కొన్నారు. అవసరమైన చోట మరిన్ని చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నట్లు అక్రమ నగదు తరలింపును అడ్డుకోవడానికి పలు చర్యలు తీసుకుంటున్నట్టు కమిషనర్ తెలిపారు

# వెబ్ సీరిస్ ధూతలో నాగచైతన్య

## ప్రమోషన్ కార్యక్రమాలతో బిజీ



అక్కినేని నాగేశ్వరరావు మనవడిగా.. నాగార్జున కొడుకుగా నట వారసత్వాన్ని సక్సెస్‌ఫుల్‌గా కొనసాగిస్తున్నాడు నాగచైతన్య. సినిమా సినిమాకు కొత్తదనంతో కూడిన కథలను ఎంచుకుంటూ యాక్టర్‌గా తనను తాను మరింత నిరూపించుకునేందుకు ఎప్పుడూ సిద్దంగా ఉండే హీరోల్లో టాప్‌లో ఉంటాడు చైతూ. ప్రస్తుతం నాగచైతన్య చందూమొండేటి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాతో బిజీగా ఉన్నాడు.తాజాగా నాగచైతన్య నుంచి రెండు అప్‌డేట్స్ ఇప్పుడు అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాయి. అవేంటంటే విక్రమ్ కే కుమార్ దర్శకత్వంలో నటించిన వెబ్ ప్రాజెక్టు ధూత. ఈ మూవీ డిజిటల్ స్ట్రీమింగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. ధూత తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో అమెజాన్ ప్రైమ్‌లో డిసెంబర్ 1న స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీ అయిపోయాడు చైతూ.ప్రమోషన్స్‌లో భాగంగా నాగచైతన్య ముంబైలో ల్యాండ్ అయ్యాడు. ఇవాళ ముంబైలో జరుగబోయే ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ సెమీ÷నైల్ మ్యాచ్‌లో సందడి చేయనున్నాడు చైతూ. స్టార్ స్పోర్ట్స్ తెలుగులో కలుద్దాం.. అంటూ ఓ వీడియోను షేర్ చేశాడు నాగచైతన్య . ముంబై ఎయిర్‌పోర్టులో నుంచి వస్తున్న విజువల్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. హార్రర్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కిన ఈ ప్రాజెక్ట్‌లో పార్వతి తిరువొత్తు, ప్రియా భవానీ శంకర్ ఫీ మేల్ లీడ్ రోల్స్ లో నటిస్తున్నారు. ఫిషర్‌మెన్ స్టోరీ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఔఅ23ని పాపులర్ బ్యానర్ గీతాఆర్ట్స్‌పై తెరకెక్కిస్తోంది.

# సంక్రాంతిబరిలో పలు సినిమాలు

## - రెడీ అవుతున్న నా సామిరంగా

సంక్రాంతికి సినిమాల తాకిడి ఎక్కువ కావడంతో అసలు కొన్ని సినిమాలు నిజంగానే ఆ సమయానికి విడుదల అవుతాయా లేదా అనే అనుమానాలు ఎక్కువగానే వస్తున్నాయి. ఇక కొన్ని సినిమాల షూటింగ్స్ అయితే ఇంకా పూర్తి కాలేదు. ఆ పనులు కూడా సంక్రాంతి లోపు ఫినిష్ అవుతాయా లేదా అనే క్లారిటీ కూడా లేదు. సంక్రాంతి సీజన్ ను వదులు కోవడానికి మేకర్స్ వెనుకడుగు వేయడం లేదు. సంక్రాంతి సినిమాలలో ముందుగా షూటింగ్ ఫినిష్ చేసుకున్న సినిమాలలో సైంధవ్, ఈగల్, హనుమాన్ ఉన్నాయి. ఈ మూడు సినిమాలు అసలు పోటీ నుంచి తప్పుకోవడానికి ఏ మాత్రం ఇష్ట పడడం లేదు. ఇక గుంటూరు కారం, ఫ్యామిలీ స్టార్ సినిమాలు షూటింగ్ బ్యాలెన్ ఎక్కువగానే ఉంది. గుంటూరు కారం అయితే డిసెంబర్ సెకండ్ వీక్ నాటికి షూటింగ్ పూర్తి చేసుకునే విధంగా త్రివిక్రమ్ ప్లాన్ చేస్తున్నాడు. ఇక వేగంగా షూటింగ్ ఫినిష్ చేసుకుంటున్న సినిమాలలో నాగార్జున నా సామి రంగ మొదటి స్థానంలో ఉందని చెప్పవచ్చు. ఈ సినిమా సంక్రాంతిని టార్గెట్ గా పెట్టుకొని రిలీజ్ అవుతోంది. నాగార్జున సంక్రాంతి టైమ్ లో సోగ్గాడే చిన్న నాయన, బంగార్రాజు లాంటి సక్సెస్ లను అందుకున్నాడు. బిన్నీ దర్శకత్వంలో రూపొందుతున్న నా సామి రంగ పూర్తిగా మాస్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా రానుంది. ఇక జనవరి 12న ఈ సినిమాను విడుదల చేయాలని అనుకుంటున్నారు. ఇక డిసెంబర్ అయిదుకు నాలుగు పాటలు మినహా మిగిలిన సినిమా అంతా పూర్తి అయ్యే విధంగా దర్శకుడు ఎ÷-లాన్ చేసుకుంటున్నాడు. ఈమధ్య కాలంలో ఏ సినిమా షూటింగ్ కూడా ఈ స్పీడ్ లో కొనసాగ లేదని చెప్పవచ్చు. ఇక సంక్రాంతి ఫెస్టివల్ లో ఈ సినిమాకు మాస్ కంటెంట్ తో పోటీగా కేవలం గుంటూరు కారం మాత్రమే ఉంది.




# యానిమల్ ప్రమోషన్‌లో రణ్‌బీర్

## బాలయ్యతో అన్‌స్టాపబుల్ ఎపిసోడ్




బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌బీర్‌కపూర్ ప్రస్తుతం యానిమల్ సినిమాతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్ ఫేం సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో హిందీతోపాటు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో డిసెంబర్ 1న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. తాజాగా రణ్‌బీర్‌కపూర్, రష్మిక మందన్నా, సందీప్ రెడ్డి టీం అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే షోలో సందడి చేసింది. బాలకృష్ణతో హీరోహీరోయిన్లు ఇద్దరూ కలిసి డ్యాన్స్ కూడా చేశారు. రణ్‌బీర్ కపూర్ ఎంట్రీలోనే ఫ్లూటు జింక ముందు ఊదు, సింహం ముందు కాదు.. డైలాగ్ చెప్పగా సెట్స్ అంతా ప్రశంసలతో ముంచెత్తిందని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు రణ్‌బీర్‌కపూర్ తాత రాజ్‌కపూర్, తన తండ్రి ఎన్టీఆర్ గతంలో ఎలాంటి అనుబంధం కొనసాగించేవారో కూడా చెప్పాడట బాలకృష్ణ. ఈ స్పెషల్ ఎపిసోడ్ ఎప్పుడనే దానిపై ఆహా త్వరలోనే క్లారిటీ ఇవ్వనుంది.

ఆహాలో స్ట్రీమింగ్ కాబోయే ఈ స్పెషల్ ఎపిసోడ్‌ను చాలా వినోదాత్మకంగా డిజైన్ చేసినట్టు ఇప్పటివరకు నెట్టింట వైరల్ అవుతున్న స్టిల్స్ చెబుతున్నాయి. యానిమల్ చిత్రంలో బాబీ డియోల్, అనిల్ కపూర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పవర్ ఫుల్ గ్యాంగ్‌స్టర్ డ్రామా, బలమైన ఫ్యామిలీ ఎమోషన్స్‌తో సూపర్ థ్రిల్ అందించేలా యానిమల్ ఉండబోతుందని ఇప్పటివరకు విడుదల చేసిన రషెస్ చెబుతున్నాయి. యానిమల్ చిత్రాన్ని భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా, కృషన్ కుమార్, మురద్ ఖేతని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదల చేసిన నాన్న నువ్ నా ప్రాణం (ఔజీనినిజీఔబీలఔజీజీఖసజీనిజీప) లిరికల్ సాంగ్‌తోపాటు మిగిలిన రెండు పాటలకు మంచి స్పందన వస్తోంది. తండ్రీకొడుకులైన అనిల్ కపూర్-రణ్‌బీర్ కపూర్ మధ్య వచ్చే సన్నివేశాలతోఎమోషనల్ టచ్‌తో సాగుతున్న ఈ పాట అందరినీ భావోద్వేగానికి గురి చేస్తుందని విజువల్స్ చెబుతున్నాయి.

# బాలీవుడ్‌లో మరో మల్టీస్టారర్

## కరణ్,రణ్‌వీర్, షారూఖ్‌లతో మూవీ




బాలీవుడ్‌లో మరో ఆసక్తికరమైన కాంబినేషన్ తెరపైకి రానుంది. ఇప్పుడు ఈ వార్త సోషల్ మీడియాను షేక్ చేస్తున్నది. అదీ కూడా 13 ఏండ్ల తర్వాత ఈ కలయిక జరగనుండడంతో అందరి దృష్టి ఇప్పుడు ఈ ప్రాజెక్టుపై పడింది. ఇంతకు విషయానికి వస్తే బాలీవుడ్ టాప్ డైరెక్టర్ కరణ్ జోహార్ షారుఖ్‌ఖాన్, రణవీర్ సింగ్ కాంబినేషన్‌లో ఓ హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ రూపొందనున్నట్లు,త్వరలో సెట్స్ పైకి వెళ్లనున్నట్లు బాలీవుడ్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. 1995లో దిల్‌వాలే దుల్హానియా లే జాయేంగే వంటి ఆల్‌టైమ్ హిట్ సినిమాతో ప్రారంభమైన కరణ్, షారుఖ్ కాంబినేషన్ 2010లో వచ్చిన మై నేమ్ ఇస్ ఖాన్ వరకు నిర్మాతలుగా, గెస్ట్ అప్పియరెన్స్, ప్రత్యేక పాత్రలు, కెమియోలు ఇలా మొత్తంగా 22 సినిమాలకు కలిసి పని చేశారు.

అయితే వీటిలో అన్నీ ఫ్యామిలీ చిత్రాలు కావడమే కాక విజయాల శాతం కూడా ఎక్కువే. ఇటీవలే రణ్‌వీర్ సింగ్ అలియా భట్‌లతో రాఖీ ఔర్ రాణి కా ప్రేమ్ కహానీ సినిమాతో హిట్ కొట్టిన కరణ్ ఇప్పుడు ఈ చిత్రంపై దృష్టి పెట్టినట్లు సమాచారం. అయితే తాజాగా వినిపిస్తున్న వార్తల ప్రకారం కరణ్ జోహర్ , షారుఖ్ ఖాన్ కాంబినేషన్‌లో ఈ చిత్రం వారి గత



చిత్రాలకు భిన్నంగా ఔట అండ్ ఔట యాక్షన్‌తో మునుపెన్నడు సిల్వర్ స్క్రీన్‌పై రాని విధంగా తీయనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ సంవత్సరం పఠాన్, జవాన్ వంటి యాక్షన్ సినిమాలతో మంచి ఊపు మీదున్న షారుఖ్‌తో మరోసారి అలాంటి తరహా చిత్రమే తీయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇదిలాఉండగా ఇప్పటివరకు 10 సినిమాలకు పైగా దర్శకత్వం వహించిన కరణ్ జోహార్ అందులో యాక్షన్ జానర్‌లో ఒక సినిమా కూడా చేయకపోవడం విశేషం. ఈ క్రమంలో ప్రస్తుతం అంతటా యాక్షన్ చిత్రాల ట్రెండ్ నడుస్తుండడంతో కరణ్ కూడా ఆ వైపు టర్న్ తీసుకోని తనకు అచ్చొచ్చిన షారుఖ్ ఖాన్‌తో ఫుల్ లెంగ్త్ హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ సినిమాను తెరమీదకు తీసుకు వస్తున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో ఓ ప్రధాన పాత్రలో మరో బాలీవుడ్ స్టార్ రణవీర్ సింగ్ నటించనున్నట్లు వార్తలు వైరల్ అవుతున్నాయి.




# సుమంత్ చిత్రం మహేంద్రగిరి వారాహి



రాజశ్యామల ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కుతోన్న ప్రొడక్షన్ నెంబర్ 2 చిత్రానికి టైటిల్ ఖరారు చేశారు. రాజశ్యామలా అమ్మవారి నిత్య ఉపాసకులు, విశాఖ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి సమక్షంలో ఈ చిత్రానికి 'మహేంద్రగిరి వారాహి'అనే టైటిల్‌ని ఫిక్స్ చేశారు. ఈ మేరకు చిత్ర బృందం విశాఖ శారదాపీఠాన్ని సందర్శించింది. హీరో సుమంత్ , హీరోయిన్ మీనాక్షి, చిత్ర దర్శకుడు జాగర్లపూడి సంతోష్.. నిర్మాతలు కాలిపు మధు, ఎం సుబ్బారెడ్డి తదితరులు రాజశ్యామల అమ్మవారి ఆలయంలో పూజలు చేసి, పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములను కలిశారు. రాజశ్యామల అమ్మవారితో వారాహి అమ్మవారికి ఉన్న అనుబంధం గురించి చిత్ర బృందం స్వాత్మానందేంద్ర స్వామిని అడిగి తెలుసుకుంది. ఈ సందర్భంగా దర్శకుడు జాగర్లపూడి సంతోష్ మాట్లాడుతూ.. మహేంద్రగిరిలో కొలువుదీరిన వారాహి అమ్మవారి ఆలయం చుట్టూ తిరిగే కథాంశాన్ని ఆధారంగా చేసుకుని ఈ సినిమాను రూపొందిస్తున్నాం. మహేంద్రగిరి వారాహి చిత్రానికి స్వరూపానందేంద్ర స్వామి ఆశీస్సులు తీసుకోవడానికి చిత్రబృందం కలిసి వచ్చాం. రాజశ్యామల ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిత్ర నిర్మాణం జరుగుతోంది.. రాజశ్యామల అమ్మవారు కొలువుదీరిన ఆలయం విశాఖ శారదాపీఠంలోనే ఉన్నందున అమ్మవారి అనుగ్రహం కోసం ఇక్కడకు వచ్చాం. ఈ ఏడాది జూన్ నెలలో షూటింగ్ ప్రారంభించాం, త్వరలో చిత్ర నిర్మాణం పూర్తవుతుంది. 'మహేంద్రగిరి వారాహి' చిత్ర ఇతివృత్తాన్ని స్వరూపానందేంద్ర స్వామికి వివరించి ఆశీస్సులు అందుకున్నామని అన్నారు.


# త్రిషలో సుమన్ ప్రధాన పాత్ర



ఇటీవల పాటల రికార్డింగ్‌తో తన తాజా చిత్రం 'త్రిష' కు శ్రీకారం చుట్టినట్లుగా చెప్పుకొచ్చిన యువ దర్శకుడు ఆర్.కె.గాంధీ. చిత్రాన్ని కూడా ఆ వెంటనే లైన్‌లోకి తెచ్చేశారు. ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్‌ని ప్రారంభించినట్లుగా తాజాగా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. సీనియర్ ఎన్టీఆర్ తరువాత దేవుళ్ళ పాత్రలు పోషించడంలో తనకు తానే సాటి అని నిరూపించుకున్న సీనియర్ హీరో సుమన్ ఈ చిత్రంలో దైవాంశ సంభూతుడిగా ప్రధానపాత్రలో నటిస్తున్నారు. 'సంభవామి యుగే యుగే' అనేది ఈ చిత్రానికి ట్యాగ్‌లైన్. హైదరాబాద్ శివారు మియాపూర్‌లో ప్రత్యేకంగా వేసిన సెట్‌లో సుమన్‌పై కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లుగా తెలుపుతూ మేకర్స్ కొన్ని ఫొటోలను విడుదల చేశారు.ఈ ఫొటోలలో హీరో సుమన్‌ని చూస్తుంటే.. ఆయన కెరీర్‌లో ఇది మరో వైవిధ్యభరిత చిత్రమనేది తెలుస్తోంది. అలాగే దేవుని సన్నిధిలో ఓ పవర్‌ఫుల్ పాటని చిత్రీకరిస్తున్నట్లుగా కూడా అర్థమవుతోంది. స్నేహాలయం క్రియేషన్స్- బి.ఆర్ మూవీస్ పతకాలపై రవీంద్ర బూసం - ఈశ్వర్ నాగనాథ్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. కిరణ్ కుమార్ గుడిపల్లి సమర్పిస్తున్నారు. హనుమంత రాయప్ప లైన్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. కర్ణాటకలో కూడా కొన్ని కీలక సన్నివేశాలను ఈ సినిమా కోసం షూట్ చేయనున్నారని తెలుస్తోంది.

# ఓటమి భయంతో చేతులెత్తేసిన డా.కోట నీలిమ

- ఎన్నికల ఖర్చులో తలసాని జోరు
- సనత్ నగర్ నియోజకవర్గం ప్రచారంలో కాంగ్రెస్ వెనుకంజ
- ప్రచారంతో హోరెత్తిస్తున్న తలసాని
- విస్తృతమైన చెల్లింపులు చెస్తున్న తలసాని శ్రీనివాస్ యాదవ్



**సనత్ నగర్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ మహానగరం టపరిధిలో ప్రస్తుతం సనత్ నగర్ నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం. ఎందుకంటే ఇక్కడ ఈసారి ఎవరు గెలిస్తే వారు మంత్రి అవుతారు. కాంగ్రెస్ అభ్యర్థిగా డా.కోట నీలిమ గెలిచి, పార్టీ అధికారంలోకి వస్తే తను మంత్రి అయ్యే అవకాశం ఉంది. మరోవైపు ఇప్పటికే మంత్రిగా పనిచేసిన తలసాని, మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడితే మంత్రిగా మరోసారి ఎంపికయ్యే ఛాన్స్ ఉంది.అయితే ఇప్పుడు సనత్ నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రచారంలో వెనుకబడిపోయింది. ఈ నేపథ్యంలోనే సనత్ నగర్ కాంగ్రెస్ అభ్యర్థి డా.కోట నీలిమ, ఖర్చులోనూ వెనుకంజలో ఉన్నట్లు నియోజకవర్గంలో జోరుగా టాక్ నడుస్తోంది.

### ఖర్చుకు వెనుకాడుతున్న డా.కోట నీలిమ..

ఈసారి ఎన్నికలు చాలా ఉత్కంఠగా జరగనున్నాయి. ఎన్నికల్లో గెలవాలంటే ప్రతీ ఓటు కీలకంగా మారనుంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కాంగ్రెస్ అభ్యర్థి కోట నీలిమ కచ్చితంగా గెలిచే అవకాశం ఉంది. పదేళ్లుగా మంత్రిగా ఉన్న తలసానిపై, బీఆర్ఎస్ పార్టీపై నియోజకవర్గ ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. అయితే ప్రచారంలోనూ, ఖర్చులోనూ కోట నీలిమ వెనుకడుగులో ఉన్నందున మరోసారి కాంగ్రెస్ ఓటమి చవిచూడనున్నట్లు ప్రచారం జరుగుతోంది. అధికార పార్టీ బీఆర్ఎస్ అభ్యర్థి తలసాని ఖర్చులోనూ, ప్రచారంలోనూ దూసుకెళ్తున్నారు. దీంతో ఓటర్లు అధికార పార్టీవైపే మొగ్గుచూపనున్నట్లు సమాచారం.



### ఖర్చు పెడితేనే ప్రధాన ప్రతిపక్షానికి విజయం..

ఎన్నికల ప్రచారం సుమారుగా మరో 15 రోజులున్నాయి. ఈనెల 30న పోలింగ్ జరగనుంది. పోలింగ్ కి ఒక్క రోజు ముందే ప్రచారాన్ని ముగించాల్సి ఉంటుంది. ఇదే సమయంలో ప్రచార పర్వానికి మరో 15 రోజులు మాత్రమే గడువు ఉంది. ఇప్పటికైనా నియోజకవర్గంలో పట్టు సాధించాలన్నా, బీఆర్ఎస్ జోరు తగ్గించాలన్నా కోట నీలిమ ఖర్చు పెట్టక తప్పదని కార్యకర్తల మధ్య చర్చ సాగుతున్నట్లు తెలుస్తోంది.



### కాసులు గుమ్మరిస్తున్న తలసాని..

మరోవైపు బీఆర్ఎస్ అభ్యర్థి తలసాని డబ్బులు విచ్చలవిడిగా ఖర్చుపెడుతున్నారు. ఓ వైపు డబ్బులను క్యాష్ రూపంలో పంచుతూనే, మరోవైపు ఫోన్ పే, పేటీఎం లాంటి డిజిటల్ పేమెంట్స్ రూపంలో ఓటర్లకు చెల్లిస్తున్నారు. గెలుపే లక్ష్యంగా అడిగిన వారికి లేదనకుండా తలసాని ఖర్చు చేయడం తో కార్యకర్తలు ఆయన వెంట ఉంటున్నారు.

### ఎలాగైనా గెలవాలని రూ. కోట్లు ఖర్చు

సనత్ నగర్ నియోజకవర్గంలో ఈసారి ఎలాగైనా గెలవాలన్న కసితో తలసాని మదిలో కనిపిస్తుంది. అయితే ప్రతిపక్ష నాయకులు మాత్రం తలసాని ని ఇటు ఆర్థికంగా కానీ అటు కార్యకర్తలతో కానీ తట్టుకోలేకపోతున్నారు.

## హమాస్-ఇజ్రాయిల్ మధ్య కుదిరిన డీల్!



**టెల్ అవీవ్ (ప్రశ్న న్యూస్)** ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతున్న యుద్ధంలో కాల్పుల విరమణ జరగనుందా? అంటే అవుననే సంకేతాలు అందుతున్నాయి. హమాస్ ఇజ్రాయిల్ మధ్య డీల్ కుదిరినట్లు సమాచారం. కాల్పుల విరమణ కోసం అంగీకారం దిశగా రెండు వర్గాలు ముందడు గు వేశాయని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. 70 మంది బందీలను విడిచిపెట్టేందుకు హమాస్ సిద్ధమైంది. అంతే సంఖ్యలో తమ జైల్లలో ఉన్న పాలస్తీనా మహిళలు, యువతను విడిచిపెట్టేందుకు ఇజ్రాయిల్ అంగీకరించింది. 5 రోజుల పాటు ఎలాంటి దాడులు చేయబోమని ఇజ్రాయెల్ హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. గాజాపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన ఇజ్రాయెల్ కాల్పుల విరమణ పాటిం చాలని ప్రపంచ దేశాలు ఆకాంక్షించాయి. పాలస్తీనాకు మద్దతుగా ఇరాన్ సహా పశ్చిమాసియా దేశా లు మద్దతు తెలిపాయి. గాజాపై ఇజ్రాయెల్ దాడులను వెంటనే నిలిపివేయాలని హెచ్చరికలు కూడా చేశాయి. యుద్ధాన్ని సద్దుమణిగించేందుకు అమెరికా రంగంలోకి దిగింది. అధ్యక్షుడు బైడెన్ ఆయా దేశాలతో స్వయంగా చర్చలు జరిపారు. యుద్ధాన్ని నిలిపివేసి చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు. ఎట్టకేలకు ఇజ్రాయెల్-హమాస్ మధ్య ప్రస్తుతానికి ఒప్పందం కుదిరి నట్లు తెలుస్తోంది. ఇ్రజాయెల్-హమాస్ మధ్య నెలరోజుల నుంచి యుద్ధం నడుస్తోంది. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై విరుచుకుపడిన హమాస్ రాకెట్ దాడులతో చెలరేగిపోయింది. హమాస్ దాడి నుంచి తేరుకుని ప్రతిదాడికి దిగిన ఇజ్రాయెల్.. హమాస్ అంతమే ధ్యేయంగా ముందుకు సాగింది. గాజాలో భూతల యుద్ధం చేసి కీలక హమాస్ ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ఇన్నిరోజులుగా సాగుతున్న యుద్ధంలో ఇజ్రాయెల్ నుంచి దాదాపు 1400 మంది మరణించారు. గాజాలో 10,000వేలకు పైగా మరణాలు సంభవించాయి.

## శ్రీలంకలో భూకంపం.. ఊగిపోయిన కొలంబో




**కొలంబో (ప్రశ్న న్యూస్)** శ్రీలంక రాజధాని కొలంబోలో భారీ భూకంపం సంభవించింది. నవంబర్ 14 మధ్యాహ్నం 12.30 గంటలకు భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై తీవ్రత 6. 2గా నమోదయ్యింది. స్థానికులంతా భయంతో ఒక్కసారిగా పరుగులు తీశారు. నగరం మొత్తం ఊగిపో యింది. ఇళ్లకు పగుళ్లు వచ్చాయి. కోలంబోకు ఆగ్నేయ దిశగా 1326 కి.మీ దూరంలో 10 కిలో మీట ర్ల లోతున భూకంపం వచ్చిందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భూకంపం వల్ల పెద్దగా ప్రాణనష్టం జరగలేదని తెలుస్తోంది. అయితే తక్షణ భూకంప వల్ల శ్రీలంకకు ఎలాంటి సునామీ ముప్పు లేదని జియోలాజికల్ సర్వే వెల్లడించింది. గత రెండు రోజులు గా దక్షిణ సూడాన్, ఉంగాడా, తకికిస్తాన్,ఇండోనేషియాలో కూడా భూకంపాలు వస్తున్నాయి. భారత దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో భూకంపాలు వస్తున్నాయి. ఇటీవల నేపాల్ లో భూకంపం దాటికి వందకు మంది సజీవదహనం అయిన సంగతి తెలిసిందే.. నవంబర్ 11న ఢిల్లీ ,యూపీలోని నోయిడాలోనూ భూకంపనాలు వచ్చాయి.

# పొద్దుగాల ఓ రాజకీయ పార్టీ సాయంత్రం మరో పార్టీ

**- విధానాలు లేని వింత నాయకులు - కొంటున్నారా లేదా సిద్ధాంతాలు నమ్మి వస్తున్నారా?**



**జగిత్యాల(ప్రశ్న న్యూస్)** జగిత్యాల నియోజకవర్గంలో హోరాహోరి పోటీలో పోరు పడుతున్న రెండు ప్రధాన రాజకీయ పార్టీలలో చేరికలు భారీగా జరుగుతున్నాయి ఓ పార్టీ నుండి మరో పార్టీకి అదే గుర్తుకు మరల తిరోగమనం ఇవన్నీ చూసి ప్రజలలో నాయకులు చులకన అవుతున్నారు. పొద్దుగాల ఓ కండువా సాయంత్రం మరో పార్టీ కండువా కప్పేసికున్న సిద్ధాంతాలు విధానాలు లక్ష్యాలు లేని వింత రాజకీయ నాయకులు ఏ ప్రలోభాలకు లొంగి మారుతున్నారో, ముఖ్యంగా ఆయా పార్టీలో ఉన్న ద్వితీయ స్థాయి నాయకులు సైతం తేలికగా పార్టీ కండువాలు మారడం పట్ల ప్రజలు చిదరించు కుంటున్నారు.జగిత్యాల, రాయికల్, బీర్పూర్ సారంగాపూర్ జగిత్యాల అర్బన్, జగిత్యాల రూరల్ లలో ఇలాంటి విధానాలు లేని వారు భారీగా ధన అధికార ప్రలోభాలకు లొంగి జంప్ అవుతున్నారని,మాటలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి.

ముఖ్యంగా అధికార పార్టీ నేతలు ఇతర పార్టీ నాయకులను ప్రలోభ పెట్టడంలో ముందంజలో ఉన్నారని అనేకసార్లు రుజువైందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి కానీ ప్రస్తుతం ప్రజలలో ఎలాంటి చరిష్మా లేని వారు కూడా పార్టీలో చేరడం వారు నాయకులు కావడం చూస్తుంటే రాజకీయ పార్టీల ప్రాబల్యం కోసం ఎవరినైనా హీరో చేస్తారు, అవసరమైతే జీరో చేస్తారు అనే విషయం అవగతం అవుతుంది,కాసుల కోసం కండువాలు మార్చే నైజం ఉన్న వారిని ఖచ్చితంగా బహిష్కరిస్తామని ప్రజల నుండి గట్టి వాదన వినిపిస్తుంది విధానాలు విజ్ఞానం లేకుండా రాజకీయాల్లో ఉంటే ప్రజాభివృద్ధికి ఆటంక మారే పరిస్థితిలు వస్తాయని జోరుగా చర్చ సాగుతుంది ఈ ప్రలోభాలు మాని ప్రజాసేవ పట్ల రాజకీయ పార్టీల సేవలు పథకాలు విధానాలు లక్ష్యాలను ప్రజల ముందు ఉంచి ఓట్లు అడిగి గెలిచిసాధించే దిశగా అడుగేయాలి కానీ ఈ కండువాల మార్చే రాజకీయం వలన మీ మనగడకే మచ్చగా మారే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రజలల్లో ఉన్న నాయకులలో 85%పైగా విమర్శలు ఆరోపణలు చిత్కరాలు ప్రజల నుండి ఎదుర్కొంటున్నారు.ఇంతగా విమర్శల పాలైన నాయకత్వం ఈ దశలో తప్ప మరెప్పుడూ లేదు ప్రజల కోసం ఆలోచించే అనేకమంది లీడర్లను చూసిన వారు అక్రమ విధానాలతో నియంతృత్వ పోకడలతో పార్టీని మరియు అధికారాన్ని స్వార్థం కోసం వాడుకున్నాను సందర్భాలు అనేకం ప్రజలు చూశారు.

వీరిని చూసి భయంతో బలహీనంగా అసహాయ స్థితిలో ఉన్న జనం ఓటుతో తప్పక సమాధానం చెప్తామని వారి, ఫిక్సయినట్లు విశ్వసనీయ సమాచారం చివరి వరకు డబ్బే రాజకీయాలను శాసిస్తుందని డబ్బుతోనే గెలుస్తామని పలు పార్టీలు ధీమాగా ఉన్నట్లు తెలుస్తుంది. ఏదేమైనా ప్రతి కార్యకర్త మరియు నాయకుడి నెగిటివ్ ఆయా పార్టీల మీద బలంగా పడుతుందని గ్రహించాలి లేనియెడల మొదటికే మోసం వచ్చే అవకాశం ఉంది ఇప్పటికైనా ప్రజలకు చేసిందేదో చెప్పాలి కానీ ప్రలోభాల హామీలతో ఇతర నాయకులను కొనుక్కుంటే పార్టీకి కార్యకర్తలు పెరగడం తప్ప ప్రయోజనం ఏమి ఉండదని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు ఇప్పటికైనా కండువాలు మార్చే దండుగ పనికి స్వస్తి పలికి ప్రజలకు మీ పార్టీల ఎజేండలు ఏ జెండాలు గూర్చీ నమ్మించి ఓట్లు రాబట్టు కొనే ప్రక్రియలు ముందుండాల ని సూచిస్తూ మీరు లక్ష్యం చేరాలని విజయం పొందాలని ఆకాంక్షిస్తున్నాం.

## మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి హనుమంతరావుపై

# ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు

**ఎన్నికల ఎఫిడేవిట్ లో తప్పుడు విద్య అర్హతలు చూపించారు: బీజేవైఎం జాతీయ కోశాధికారి సాయి ప్రసాద్**



మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) మల్కాజిగిరి నియోజకవర్గం ఇప్పటికే రాష్ట్రంలో హాట్ టాపిక్ గా మారిన నియోజకవర్గం. తన కుమారుడిని మెదక్ అభ్యర్థిగా బీఆర్ఎస్ ప్రకటించకపోవడంతో బిఆర్ఎస్ ను వీడి మైనంపల్లి హనుమంతరావు కుమారుడు మైనంపల్లి రోహిత్ తో కలిసి కాంగ్రెస్ లో చేరారు. ఇదంతా అందరికీ తెలిసిన కథ కానీ తాజాగా మరోసారి మల్కాజిగిరి నియోజకవర్గం చర్చల్లోకి వచ్చింది. మల్కాజ్గిరి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించబడ్డ మైనంపల్లి హనుమంతరావు దాఖలు చేసిన ఎన్నికలు ఎఫిడేవిట్ లో తన విద్య అర్హతను దాచి పెట్టారని ఎన్నికల కమిషన్కు బీజేవైఎం జాతీయ కోశాధికారి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సాయి ప్రసాద్ ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మైనంపల్లి హనుమంతరావు గతంలో ఎన్నికలలో పోటీ చేసే సమయంలో ఎన్నికల కమిషన్కు ఇచ్చిన ఎఫిడవిట్లో తాజాగా ఇచ్చిన ఎఫిడవిట్లో చాలా విషయాలను పొందపరచలేదని ఇది సెక్షన్ 36(4 ) రిప్రెజెంటేషన్ ఆఫ్ పీపుల్ ఆక్ట్ 1951 కి విరుద్ధమని సాయి ప్రసాద్ తెలిపారు. 2014 పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేసే సమయంలో తన విద్యా అర్హత అలభామ యూనివర్సిటీ నుండి బి బి ఏ అని తెలిపారు. మైనంపల్లి హనుమంతరావు 2018 అసెంబ్లీ ఎలక్షన్స్ లో తన ఉన్నత విద్య అర్హత ఇంటర్మీడియట్ గా



పేర్కొన్నారాని , ప్రస్తుతం 2023 అసెంబ్లీ ఎన్నికలలో తన ఉన్నత విద్యార్హత %చీ×ూ% అని పేర్కొన్నారని దీనిపై వెంటనే విచారణ జరిపించి మైనంపల్లి హనుమంతరావు దాఖలు చేసిన నామినేషన్ను తిరస్కరించాలని ఎన్నికల కమిషన్కు సాయి ప్రసాద్ ఫిర్యాదు చేశానని తెలిపారు. అంతేకాకుండా మైనంపల్లి హనుమంతరావు సతీమణి మైనంపల్లి వాణి పేరుపై కొన్ని కంపెనీలు ఉన్నా కూడా మైనంపల్లి హనుమంతరావు తన ఎన్నికల అఫిడవిట్ లో పేర్కొనలేదని, ఇదే సంవత్సరంలో మైనంపల్లి హనుమంతరావు పై అల్వాల్ పోలీస్ స్టేషన్లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు ఉన్న విషయం కూడా ఎన్నికల ఎఫిడవిట్లో మైనంపల్లి హనుమంతరావు కుట్రపూరితంగానే పేరుకోలేదని బీజేవైఎం జాతీయ కోశాధికారి సాయిప్రసాద్ విలేకరుల సమావేశంలో తెలిపారు.

మైనంపల్లి హనుమంతరావు దాఖలు చేసిన తప్పుడు అఫీడవిట్ ను తిరస్కరించాలని ఇప్పటికే ఎన్నికల కమిషన్ కు తాను ఫిర్యాదు చేసినట్లు సాయి ప్రసాద్ తెలిపారు. మూలుగుతున్న నక్కపై కొబ్బరి మట్ట పడినట్లు ఇప్పటికే మల్కాజిగిరి నియోజకవర్గం లో కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి హనుమంతరావు గ్రాఫ్ రోజు రోజుకి పూర్తిగా పడిపోతున్న సమయంలో తాను పెంచి పోషించాను అని చెప్పుకునే క్యాడర్ కూడా తనతో పాటు నిలువ లేని సమయంలో తప్పుడు ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు అందడం రానున్న రోజుల్లో మైనంపల్లి హనుమంతరావుకు మరిన్ని కష్టాలను తెచ్చిపెడుతుందని రాజకీయ విశ్లేషకులు తెలుపుతున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588